నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ
1
ఆదివారం | అక్టోబర్ 06.2024 | www.navatelangana.com

చిన్నమ్మ అంత్యక్రియల్లో మంత్రి కోమటిరెడ్డి బ్రదర్స్

నవతెలంగాణ-ప్రాంతీయ ప్రతినిధి నల్లగొండ



రోడ్లు భవనాలు మరియు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి చిన్నమ్మ కోమటిరెడ్డి లక్ష్మమ్మ శనివారం నార్కట్‌పల్లి మండల పరిధిలోని బ్రాహ్మణ వెల్లంల గ్రామంలో మరణించడంతో ఆమె అంత్యక్రియలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఆయన సోదరుడు మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి హాజరయ్యారు. వారి వెంట కాంగ్రెస్ మండల అధ్యక్షులు బత్తుల ఉషయ్య వి భూపాల్ రెడ్డి ఉన్నారు.

చిన్న నర్సిరెడ్డికి నివాళులు

నవతెలంగాన-చిట్యాల



వెలిమినేడు గ్రామానికి చెందిన పైళ్ళ చిన్న నర్సిరెడ్డి అకాల మరణం చెందడంతో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఆయన మృత దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు బొంతల చంద్రారెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, మల్లం మహేష్, మండల కార్యదర్శి అరూరి శ్రీను, నాయకులు నెలికంటి నర్సింహ, పంది నరేష్, నాతి వెంకటరామయ్య, సురకంటి మోహన్‌రెడ్డి, దేశ బోయిన లింగస్వామి, ఏరుకొండ బసవయ్య, ఆరూరి నరసింహ, పాపిరెడ్డి, గడ్డం నర్సిరెడ్డి, లింగయ్య పాల్గొన్నారు.

నూతన రెవెన్యూ చట్టాన్ని తీసుకురానున్నాం

- గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి

నవతెలంగాణ-తిరుమలగిరి సాగర్



దేశానికే రోల్ మోడల్‌గా ఉండేలా నూతన రెవెన్యూ చట్టాన్ని తీసుకురానున్నామని రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌర సంబంధాలు, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు.శనివారం పైలెట్ ప్రాజెక్ట్ కింద ఎంపిక చేసిన నల్గొండ జిల్లా తిరుమలగిరి సాగర్ మండలం నెల్లికల్ గ్రామంలో నిర్వహించిన రైతుల ముఖాముఖి కార్యక్రమంలో మాట్లాడారు.గతంలో తెచ్చిన 2020 రెవెన్యూ చట్టం,ధరణి వల్ల రాష్ట్రంలోని రైతులు, ప్రజలు అనేక సమస్యలు ఎదుర్కొన్నారన్నారు. 2020 చట్టాన్ని అలాగే ధరణిలోని తప్పొప్పులను సవరించేందుకు ప్రభుత్వం ప్రజల అభిప్రాయాలను సేకరించి పబ్లిక్ డొమైన్ లో ఉంచినట్లు తెలిపారు. ఇందులో భాగంగానే తిరుమలగిరి సాగర్ మండలాన్ని పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేశామన్నారు.నూతన రెవెన్యూ చట్టంపై ప్రజల అభిప్రాయాలను తీసుకున్న తర్వాతే నూతన రేవున్యూ విధానం అమలు అవుతుందని చెప్పారు.అర్హులైన పేదవారికి ప్రభుత్వ భూములు అందాలన్నదే ప్రభుత్వ ఉద్దేశ్యమని,ప్రత్యేకించి తిరుమలగిరి సాగర్ లో కొంతమంది పొజిషన్లో ఉన్నప్పటికి పట్టాలు లేవని, పట్టాలున్న వారికి భూమిలేదని,సర్వే పూర్తయిన తర్వాత సమస్యలను శాశ్వతంగా పరిష్కరిస్తామని తెలిపారు. తిరుమలగిరి సాగర్లో సుమారు 1300 ఎకరాలకు బోగస్ పట్టా పాస్ పుస్తకాలు ఉన్నట్లు రెవెన్యూ అధికారులు తమ దృష్టికి తీసుకువచ్చారని తెలిపారు. ప్రభుత్వాస్తులన్ని పేదవాడికి చెందాలని, పేదవాడికి చెందేలా ప్రభుత్వ నిర్ణయం ఉంటుందని చెప్పారు.తిరుమలగిరి సాగర్ లోని 3500 నుండి 4 వేల ఎకరాలు అర్హులైన పేదవారికి పట్టాలు ఇవ్వాల్సి ఉందన్నారు.డిసెంబర్ 9న రాష్ట్ర ముఖ్యమంత్రిని నాగార్జునసాగర్ నియోజకవర్గానికి తీసుకువచ్చి ఇక్కడే బహిరంగ సభ ఏర్పాటు చేసి నియోజకవర్గంలోని వేలాది ఎకరాల ప్రభుత్వ భూమిని పేదలకు పంచుతామని వెల్లడించారు.గతంలో చెప్పినట్లుగానే పేద ప్రజలకు ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని, నెలాఖరులోపు రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాలకు మొదటి విడతన 3,500 చొప్పున ఇందిరమ్మ ఇండ్లను ఇస్తామని చెప్పారు.నాగార్జునసాగర్ నియోజకవర్గానికి 5000 ఇండ్లు ఇస్తామని మంత్రి ప్రకటించారు. గతంలో ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చి సర్టిఫికెట్లు లేక బ్యాంకులో మార్టేజ్ లో ఉన్న వాటిని అప్పు నిలిపివేసి లబ్దిదారులకే ఆ ఇండ్లు సొంతం అయ్యేలా చూడాలని కలెక్టర్‌ను ఆదేశించారు.అలాగే గతంలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరై గృహనిర్మాణ శాఖలో ఉన్న హక్కుపత్రాలు పెండింగ్‌లో ఉన్నాయని, ఆ పెండింగ్‌ను క్లియర్ చేసి లబ్దిదారులందరికీ ఆ హక్కుపత్రాలు ఇచ్చేలా గృహనిర్మాణ శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి మాట్లాడుతూ తిరుమలగిరిసాగర్ మండలాన్ని పైలెట్‌ప్రాజెక్టు కింద ఎంపిక చేయడం సంతోషంగా ఉందని తెలిపారు.ఎమ్మెల్సీ కోటిరెడ్డి మాట్లాడుతూ ఫారెస్ట్ భూములు సాగు చేసుకుంటున్న రైతులను గుర్తించి పట్టాలివ్వాలని కోరారు.శాసనసభ్యులు జయవీర్‌రెడ్డి మాట్లాడుతూ కొత్త రెవెన్యూ చట్టంతో సమస్యలన్ని పరిష్కారం అవుతాయన్న ఆశా భావాన్ని వ్యక్తం చేశారు.కలెక్టర్ సి.నారాయణరెడ్డి మాట్లాడుతూ పైలెట్ ప్రాజెక్టు కింద చేపట్టిన సర్వే వివరాలను ,భూముల వివరాలను తెలియజేస్తూ మండలం మొత్తంలో 14 రెవెన్యూ గ్రామాలు ఉన్నాయని పేర్కొన్నారు.8 గ్రామాలలో భూసమస్యలు ఉండగా, పట్టాల భూములలో సైతం సమస్యలు ఉన్నాయని, 8597 ఎకరాలు ప్రభుత్వ భూమి,3400 ఎకరాలు ఫారెస్ట్ భూమి ఉందని, మొత్తం 16600 ఎకరాలు రెండు నెలల్లో సర్వే చేయడం జరిగిందని, గ్రామసభలు నిర్వహించి ప్రతి సర్వే నంబర్లో ఎంజాయ్ మెంట్ సర్వే నిర్వహించి తర్వాత గ్రామపంచాయతీలో జాబితాను ప్రదర్శించి వాటిపై ఏదైనా అభ్యంతరాలు వస్తే పరిష్కరించడం జరిగిందని, మిస్సింగ్ సర్వే నంబర్లను స్పష్టంగా రాయడం జరిగిందని తెలిపారు. ఈకార్యక్రమంలో అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, ఇతర అధికారులు, ప్రజా ప్రతినిధులు హాలియా మార్కెట్ కమిటీ చైర్మన్ తుమ్మలపల్లి శేఖర్ రెడ్డి, మాజీ జెడ్పీటీసీ కర్నాలింగారెడ్డి పాల్గొన్నారు.

చెకుముకి మాస పత్రిక పరీక్షలు శాస్త్రీయదృక్పథానికి దోహదం

- జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి వెంకట రమణారెడ్డి

నవతెలంగాణ నల్గొండ కలెక్టరేట్



నేటి విద్యార్థులు రేపటి శాస్త్రవేత్తలుగా ఎదుగుటకు, సమాజములో విద్య, వైద్య, వ్యవసాయ, ఆరోగ్య, పర్యావరణ పరిరక్షణ మెరుగుపరిచటానికి విద్యార్థులలో శాస్త్రీయ దృక్పధాన్ని పెంచుటకు చెకుముకి మాస పత్రిక, చెకుముకి పరీక్షలు దోహదపడుతాయని జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి వెంకటరమణారెడ్డి అన్నారు. నల్లగొండ జిల్లా కేంద్రంలో శనివారం నల్లగొండ జిల్లా అధ్యక్షులు గుత్తికొండ సుదర్శన్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశం లో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి, జిల్లా కమిటీకి భవిష్యత్తు కార్యాచరణ గురించి పలుసూచనలు చేశారు. అనంతరం జిల్లా అధ్యక్షులు సుదర్శన్‌రెడ్డి మాట్లాడుతూ జే వి వి సభ్యత్వ నమోదు చేయించాలని, చెకుముకి మ్యాగజైన్ చందాదారలుగా ఎక్కువ మందిని చేర్పించాలని, జిల్లాలో ఎక్కువ మంది విద్యార్థులను పరీక్షలు రాసేటట్లుగా బాధ్యులు కృషి చేయాలనీ కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు విద్యాసాగర్‌రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, విమల, జిల్లా బాధ్యులు ఉస్మాన్ అలీ,వంగూరి శ్రీనివాస్, కోటిరెడ్డి, మధుసూదన్, భద్రయ్య, నగేష్, సుధాకర్, సైదులు, శంకర్, గౌతమి, కోకిల, స్వప్న, శశిరేఖ, సతీష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

20 తర్వాత పవర్ లూమ్ కార్మికుల సమ్మె

నవతెలంగాణ-క్లాక్‌టవర్



పెరుగుతున్న ధరలకు అనుగుణంగా పవర్లూమ్ కార్మికుల కూలి రేట్లు పెంచాలని కోరుతూ అక్టోబర్ 20 తర్వాత నిరవధిక సమ్మె చేస్తున్నామని తెలంగాణ పవర్ లూమ్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) జిల్లా ప్రధాన కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య తెలిపారు. శనివారం పద్మ నగర్‌లోని పవర్లూమ్ వీవర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు చెరుపల్లి శ్రీనివాస్‌ను కలిసి సమ్మె నోటీస్ అందజేశారు. ఈ సందర్భంగా సత్తయ్య మాట్లాడుతూ 2024 మార్చి 31 తో అగ్రిమెంటు గడువు ముగిసినప్పటికీ పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కూలి రేట్ల పెంపు కోసం జాయింట్ మీటింగ్ ఏర్పాటు చేయమని అనేకమార్లు విజ్ఞప్తి చేసినప్పటికీ యాజమాన్యం నిర్లక్ష్యంగా వహించిందని అన్నారు. యాజమాన్యం ఇప్పటికైనా స్పందించి అక్టోబర్ 20వ తేదీ లోపు కార్మికులు యజమానులు కలిసి జాయింట్ మీటింగ్ ఏర్పాటు చేసుకొని నూతన రేట్ల పెంపు కోసం చర్చించి పరిష్కరించాలని కోరారు. లేనియెడల అక్టోబర్ 20 తర్వాత ఏ రోజు నుండైనా పనులు బందు చేసి నిరవధిక సమ్మె చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ పవర్‌లూమ్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) పద్మానగర్, ఇండస్ట్రియల్ ఏరియా, చర్లపల్లిల ఏరియా అధ్యక్షులు గంజి నాగరాజు, పెండెం బుచ్చి రాములు, చిట్టిపోలు వెంకటేశం, కార్యదర్శులు సురపల్లి భద్రయ్య, దేవులపల్లి గిరిబాబు, నిమ్మనగోటి సైదులు, మేడిపల్లి సత్తయ్య, వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

దసరా తర్వాత డిగ్రీ కళాశాలల నిరవధిక బంద్

- తెలంగాణ డిగ్రీ, పీజీ కళాశాల అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు మారం నాగేందర్ రెడ్డి

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్



ఫీజు రీయంబర్స్మెంట్ విడుదల చేయని కారణంగా దసరా తరువాత డిగ్రీ కళాశాలలను నిరవధికంగా బందు చేయడానికి ప్రయివేట్ డిగ్రీ కళాశాలలు నిర్ణయం తీసుకున్నట్లు తెలంగాణ డిగ్రీ, పీజీ కళాశాల అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు మారం నాగేందర్‌రెడ్డి తెలిపారు. ప్రభుత్వం అందజేసే ఫీజు రీయింబర్స్మెంట్ పైనే ఆధారపడి, ప్రయివేటు కాలేజీల యాజమాన్యాలు అర్హత గల విద్యార్థులకు ఉచిత విద్యా బోధన చేస్తున్నాయని పేర్కొన్నారు. ఇందుకుగాను బోధనకు అయ్యే ఖర్చులన్నీ యాజమాన్యాలు భరిస్తున్నాయని తెలిపారు. కళాశాలల నిరవధిక బందు కు సంబందించి శనివారం మహాత్మా గాంధీ యూనివర్సిటీ రిజిస్ట్రర్‌కి వినతి పత్రం ఇచ్చి అనంతరం నల్గొండ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గత 3 సంవత్సరాలుగా ప్రభుత్వం ఫీజు రీయంబర్స్మెంట్, ఉపకార వేతనాలను విడుదల చేయడంలో తీవ్ర జాప్యం చేస్తున్నాయని ఆరోపించారు. ప్రైవేట్ కళాశాలల్లో విద్యను అభ్యసిస్తున్న పేద, మధ్య తరగతి విద్యార్థులకు ప్రభుత్వం చెల్లించాల్సిన ఫీజు రీయంబర్స్మెంట్ విడుదల కాకపోవడంతో యాజమాన్యాలు అధ్యాపకుల జీతాలు, భవనాల అద్దెలు, కరెంట్ బిల్లులు, యూనివర్శిటీ రుసుములు, బిల్డింగ్ ట్యాక్సు చెల్లించడానికి ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన చెందారు. పాత అప్పుల వడ్డీలు చెల్లించలేక, కొత్త అప్పులు తేలేక, అధ్యాపకులకు, భవనాల యాజమాన్యాలకు సమాధానం చెప్పలేక ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వం ఫీజు రీయంబర్స్మెంట్ బకాయిలు విడుదల చేస్తే చేసిన అప్పులతోపాటు తమ ఖర్చులకు ఇబ్బందులు ఉండవని సంవత్సరాల తరబడి వేచి చూస్తున్నాయని అన్నారు. అయినా ప్రభుత్వం నుండి సానుకూల స్పందన రాకపోవడంతో తప్పనిసరి పరిస్థితులలో ఆయా కళాశాలల యాజమాన్యాలు నిరవధికంగా బంద్ చేయడానికి ప్రైవేట్ డిగ్రీ, పిజి కళాశాలల రాష్ట్ర అసోసియేషన్ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. దసరా లోపు ఫీజు బకాయిలు చెల్లించని పక్షంలో మహత్మ గాంధీ యూనివర్శిటీ పరిధిలోని అన్ని ప్రైవేటు డిగ్రీ కళాశాలలను దసరా సెలవులు పూర్తి అయిన తరువాత తెరవకూడదని నిర్ణయించామని పేర్కొన్నారు.

మహిళా కోలాట బృందానికి చీరల పంపిణీ

నవతెలంగాణ-శాలిగౌరారం



మహిళ కోలాట బృందానికి మండల పరిధిలోని అడ్లూరు గ్రామంలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో శనివారం చీరల పంపిణీ చేశారు. ఎమ్మెల్యే మందుల సామెల్ కోలాట బృంద మహిళలకు చీరలు ఇస్తామన్న హామీ ప్రకారం, గ్రామశాఖ అధ్యక్షులు భూపతి అంజయ్య ఆధ్వర్యంలో చీరెలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షు లు సమరం రెడ్డి, మాజీ సర్పంచ్ షేక్ ఇంతియాజ్, నాయకులు బోడ విజయ్, చింత ధనుంజయ్, నల్లగొండ శ్రీను, నిమ్మల క్రిష్ణ, బోడ ప్రభాకర్, గరిగంటి శంకర్, కడమంచి సాలయ్య, ఉబ్బని వెంకన్న బోడ అరుణ్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

అణగారిన వర్గాల అభ్యున్నతికి వెంకటస్వామి విశేషకృషి

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్



కేంద్ర మంత్రిగా, పార్లమెంటు సభ్యునిగా జి. వెంకటస్వామి దళిత, బడుగు, బలహీన, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం విశేషంగా కృషి చేశారని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టి. పూర్ణచంద్ర అన్నారు. కేంద్ర మాజీ మంత్రి జీ. వెంకట స్వామి జయంతిని పురస్కరించుకుని శనివారం ఆయన జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన వెంకటస్వామి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కార్యాలయ విభాగాల అధిపతులు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర మంత్రికి నివాళులర్పించిన ఎస్పీ

కేంద్ర మాజీ మంత్రి, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి జి. వెంకటస్వామి 95వ జయంతి సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ శరత్ చంద్ర పవర్ ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.

చిట్యాల: చిట్యాల మండల పరిషత్ కార్యాలయంలో కేంద్ర మాజీ మంత్రి గడ్డం వెంకటస్వామి జయంతిని శనివారం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఎంపీడీవో ఎస్పీ జయలక్ష్మి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ, ఏఓ, ఏపిఎం, ఏపీఓ, పంచాయతీ కార్యదర్శులు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

భారత ఆహార సంస్థలో స్వచ్ఛతకు ప్రత్యేక ప్రచార ఉద్యమం

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

ప్రభుత్వ కార్యాలయాలలో వ్యవస్థాపరంగా ప్రత్యేక ప్రచార ఉద్యమం 4.0ను ఈ నెల 31వరకు నిర్వహించబడుతుందని భారత ఆహార సంస్థ నల్గొండ ఇన్‌చార్జి డివిజనల్ మేనేజర్ హీరా సింగ్ రావత్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ కార్యాలయాలలో వ్యవస్థాపరంగా స్వచ్ఛతను పాటించే కార్యక్రమంతో పాటు చాలా కాలంగా పెండింగ్ లో ఉన్న వ్యవహారాలను కనీస స్థాయికి పరిమితం చేయడానికి భారత ఆహార సంస్థ, ప్రధాన కార్యాలయం న్యూ ఢిల్లీ వారి ఆదేశాల మేరకు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. మొదటి దశ సన్నాహక దశను సెప్టెంబర్ 16 నుండి ప్రారంభించి అదే నెల 30న ముగించామనీ, రెండో దశ అయిన అమలు దశను మహాత్మ గాంధీ జయంతి సందర్భంగా ఈనెల 2న ప్రారంభించి ఈ నెల 31వరకు కొనసాగిస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అంశాలైన ఫైళ్ళ వర్గీకరణ, ఏరివేత, చరిత్రాత్మక రికార్డుల సంరక్షణ వంటి విషయాల్లో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సంస్థాగత లక్ష్యాలు నిర్దేశించుకుని ముందుకు సాగుతామని ఆయన తెలిపారు. కార్యక్రమంలో సంస్థ ఉద్యోగులందరూ భాగస్వాములై విజయవంతం చేయాలని ఆయన కోరారు.

డాన్ బోస్కో జూనియర్ కళాశాలలో బతుకమ్మ సంబురాలు

నవతెలంగాణ-చండూరు

స్థానిక డాన్ బోస్కో జూనియర్ కళాశాలలో శనివారం బతుకమ్మ సంబరాలను నిర్వహించారు. తీరొక్క రంగు రంగు పూలతో బతుకమ్మను పేర్చి ఆటపాటలతో నృత్యం చేశారు. ఈ కార్యక్రమంలో ఫాదర్ మరియన్న మాట్లాడుతూ తెలుగు ప్రజలకు బతుకమ్మ పండుగ ఎంతో పవిత్రమైనదని, ప్రకృతిలోని దైవత్వాన్ని తెలుపుతుందని, ఈ పండుగ తెలుగు ప్రజలందరికీ సుఖసంతోషాలను ప్రసాదించాలని వేడుకుంటూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని, విద్యార్థులు బతుకమ్మ పాటలతో తమ సంతోషాన్ని పంచుకున్నారు. ఈ వేడుకలో ఆధ్యాపకులు పాల్గొన్నారు.

మాజీ కేంద్ర మంత్రి వెంకటస్వామి జయంతి

నవతెలంగాణ-శాలిగౌరారం



శాలిగౌరారం మండల పరిషత్ కార్యాలయంలో మాజీ కేంద్ర మంత్రి గడ్డం వెంకటస్వామి, 95వ జయంతి వేడుకలు ఎంపిడివో ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. అనంతరం ఎంపిడివో జ్యోతి లక్ష్మి వెంకటస్వామి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో ఏపివో జంగమ్మ, సూపరిడెంట్ సుందరయ్య, ఏ పి ఎం జానకి, ఏ ఈ వో శ్రవణ్, వెంకన్న, కృష్ణ, శోభ, ప్రణయ్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ సంస్కృతీ, సామాజికతను ప్రతిబింబించే నవలలు రావాలి

డా. నర్రా ప్రవీణ్ రెడ్డి

నవతెలంగాణ-ప్రాంతీయ ప్రతినిధి నల్లగొండ



తెలంగాణ సంస్కృతి, గ్రామీణ సమాజిక జీవన విధానాన్ని తెలిపే నవలలు రావాలని ప్రముఖ రచయిత, నర్రా ఫౌండేషన్ వ్యవస్థాపకులు, తెలంగాణ తెలుగు రీసెర్చ్ కౌన్సిల్ అధ్యక్షులు డా. నర్రా ప్రవీణ్ రెడ్డి అన్నారు హైదరాబాద్ .సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో తెలంగాణ సాహితి, డివైఎఫ్ఐ సంయుక్తంగా నిర్వహించిన రెండు రోజుల 'యూత్ లిటరరీ ఫెస్ట్'లోవట్టికోట ఆళ్వారుస్వామి రాసిన ప్రజలమనిషి నవల నుండి పొత్తి నవల వరకు ఉమ్మడి నల్లగొండ జిల్లా చైతన్యవంతమైన నవలలను తెలుగు సాహిత్యానికి అందచేసిందని తెలిపారు. పొత్తి నవలా విశ్లేషణ, శైలీ ప్రత్యేకత, తెలంగాణ ఉద్యమ ప్రస్థానం, మాండలిక భాషా ప్రాముఖ్యతను వివరించారు. ఈ. కార్యక్రమంలో ఉస్మానియా విశ్వవిద్యాలయ అసిస్టెంట్ ప్రొఫెసర్ డా. ఎస్. రఘు, తెలంగాణ సాహితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. ఆనందాచారి, కథా రచయిత్రి నస్రీన్ ఖాన్, గడ్డం మోహన్ రావు, అనంతోజు మోహనకృష్ణ, ఆనగంటి వెంకటేష్, కోట రమేష్, హష్మిబాబు పాల్గొన్నారు.

వెస్ట్ జోన్ ప్రీఆర్డీ ఎంపికలు

నవతెలంగాణ-ప్రాంతీయ ప్రతినిధి నల్గొండ

జాతీయ సేవా పథకం సమన్వయకర్త డాక్టర్ మద్దిలేటి పసుపుల అధ్యక్షతన మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో శనివారం వెస్ట్ జోన్ ప్రిఆర్డి ఎంపికలు చేశారు. ఈ ఎంపికకు హైదరాబాద్ రీజినల్ డైరెక్టర్ ఎం రామకృష్ణ, నరసింహ, ఎన్ఎస్ఎస్ రీజినల్ డైరెక్టర్ ఆఫీస్ ఇంచార్జ్ సంజయ్ హాజరై విద్యార్థులకు పలు సూచనలు చేశారు. మొదటగా విద్యార్థులకు పరుగు పందెం నిర్వహించి దానిలో ఉత్తీర్ణత సాధించిన వారికి రాష్ట్రం అంశాలు, సంస్కృతిక కార్యక్రమాలపై అవగాహన విద్యార్థిని విద్యార్థులకు ఇంటర్వ్యూ ద్వారా ఎంపిక చేశారు. ఇక్కడ ఎంపికైన విద్యార్థులు మహారాష్ట్ర జనగాం లోని విశ్వవిద్యాలయంలో పాల్గొంటారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ పరిధిలో ప్రోగ్రాం అధికారులు పాల్గొన్నారు. ఈ ఎంపికలకు సంబంధించిన ప్రక్రియను హైదరాబాద్ రీజినల్ డైరెక్టరేట్ స్టేట్ ఎన్ఎస్ఎస్ ఆఫీసులో ప్రక్రియను పూర్తి చేసి తుది ఫలితాలను వెల్లడిస్తారు.

ధాన్యం కొనుగోలుకేంద్రాన్ని పరిశీలించిన పీఏసీఎస్ చైర్మెన్

నవతెలంగాణ-చిట్యాల

వర్షాకాలం సీజన్‌లో వరి ధాన్యం కొనుగోలు చేసే ప్రక్రియలో మార్కెట్‌లో రైతులకు ఇబ్బంది జరగకుండా ఉండాలనే ఉద్దేశంతో శనివారం చిట్యాల మండలంలోని వెలిమినేడు పీఏసీఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని చైర్మెన్ ఏనుగు రఘుమారెడ్డి, పాలకవర్గ సభ్యులు, రైతులతో కలిసి సందర్శించారు. అక్కడ ఉన్న కంప చెట్లను, డోజర్, జేసీబీ సహాయంతో తొలగించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మెన్ బొంతల అంజిరెడ్డి, గడ్డం సత్తిరెడ్డి, గోలి గణేష్, అంతటి నరసింహ, మారగోని యాదయ్య, చీమల వీరేశం తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్‌గా అంకతి సత్యం

నవతెలంగాణ-నిడమనూరు



నిడమనూరు మండల వ్యవసాయమార్కెట్ కమిటీ చైర్మెన్‌గా మండలంలోని పార్వతీపురం గ్రామానికి చెందిన, కాంగ్రెస్‌మండలఅధ్యక్షులు అంకతి సత్యం ఎన్నికయ్యారు.ఈ మేరకు వ్యవసాయ శాఖ రాష్ట్ర సెక్రెటరీ ఎం రఘునం దన్‌రావు శనివారం ఉత్తర్వులు రిలీజ్ చేశారు. ఆయనతోపాటు వైస్‌చైర్మెన్‌గా బూసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి,కమిటీ డైరెక్టర్‌లుగా మన్నెం శంకర్, పాల్వాయి చంద్రశేఖర్‌రెడ్డి, మెండే వెంకటేశ్వర్లు, వంగాల అనిల్‌రెడ్డి, సపావత్ శ్రీను, యాకుబ్ అలీ, పోలాగాని పరుశరామ్, అనుముల మంజుల, కూరపాటి సైదులు, గంగుల వెంకయ్య రేపాల మధుసూదన్, అశోక్‌ల నియామకమయ్యారు.

అన్నపూర్ణాదేవిగా అమ్మవారు దర్శనం

నవతెలంగాన-చిట్యాల

చిట్యాల పురపాలిక కేంద్రంలోని కనకదుర్గ అమ్మవారి దేవాలయంలో దసరా శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా శనివారం కనకదుర్గ అమ్మవారు అన్నపూర్ణ దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ కమిటీ చైర్మన్ మారగోని ఆంజనేయులుగౌడ్ పర్యవేక్షణలో అర్చకులు దౌలతాబాద్ వాసుదేవ శర్మ ఆచార్యత్వంలో పూజా కార్యక్రమాలు, కుంకుమార్చన కార్యక్రమం జరిగింది. మహిళా భక్తులు భక్తిశ్రద్ధలతో అమ్మవారికి 108 ప్రసాదాలను నివేదించారు. ఆలయ అధికారి అంబటి నాగిరెడ్డి, డైరెక్టర్లు బుద్ధ విమల కృష్ణమూర్తి, గంజి వెంకటేశం, రుద్రారపు లింగస్వామి, జిట్టా సాయిలు, వనమా నిఖిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పేకాట రాయుళ్ల అరెస్టు.. నగదు స్వాధీనం

నవతెలంగాణ-శాలిగౌరారం



పేకాట రాయుళ్లను పోలీసులు అరెస్టు చేసి వారి నుంచి రూ.12,600 నగదును స్వాధీనం చేసుకున్న ఘటన శనివారం మండల పరిధిలోని అడ్లూరులో చోటు చేసుకుంది. స్థానిక ఎస్సై సైదులు తెలిపిన వివరాల ప్రకారం అడ్లూరు గ్రామం శివారులో, పేకాట ఆడుతుండగా విశ్వసనీయ సమాచారం ప్రకారం11 మందిని పట్టుకొగా మరొక ఆరుగురు తప్పించుకున్నారు. వారి నుండి నగదు, 14 బైక్‌లు, 11 మొబైల్ ఫోన్లను జూదరుల నుండి స్వాధీన పరుచుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

మున్సిపల్ కార్మికులకు చీరలు, నగదు అందజేత

నవతెలంగాన-చిట్యాల

దసరా పండుగను పురస్కరించుకొని చిట్యాల మున్సిపల్ కార్యాలయంలో పనిచేస్తున్న 24 మంది మహిళా కార్మికులకు చీరలను, రూ.5000 నగదు, ఇతర కార్మికులకు, సిబ్బందికి మరో రూ.10000 నగదును బీజేపీ నాయకుడు కూనూరు సంజయ్ దాస్‌గౌడ్ శనివారం అయన నివాసంలో అందజేశారు. చిట్యాల పట్టణంను పరిశుభ్రతతో ఉంచటంలో మున్సిపాలిటికి వచ్చిన అవార్డుల్లో మున్సిపల్ కార్మికుల, సిబ్బంది కృషి అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో జడల నరసింహ, వెల్దుర్తి రాజు, పురం ప్రశాంత్, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలి

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

సీపీఎస్ పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు పరచాలని టీఎన్జీవోఎస్ సెంట్రల్ యూనియన్ అధ్యక్షులు, రాష్ట్ర జేఏసీ చైర్మెన్ జగదీశ్వర్ అన్నారు. నల్లగొండ జిల్లా టిఎన్జీవోస్ అధ్యక్షులు నాగిళ్ల మురళి అధ్యక్షతన జిల్లా ఎగ్జిక్యూటివ్ కమిటీ సమావేశం జిల్లా కేంద్రంలోని టీఎన్జీఎస్ భవనంలో శనివారం జరిగింది. ఈ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వ ఉద్యోగులకు ఇవ్వాల్సిన పిఆర్సిని వెంటనే అమలు పరచాలని, 5 డీఏ బకాయిలను వెంటనే విడుదల చేయాలని, ఈ కుబేర్ను రద్దు చేయడమే కాకుండా ప్రస్తుతం ఉన్న పెండింగ్ బిల్స్ ని అన్నింటిని క్లియర్ చేసి, డైరెక్ట్ ట్రెజరీ ద్వారానే బిల్లులు చెల్లించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా జీవో 317 మీద ఏర్పాటుచేసిన రాష్ట్ర క్యాబినెట్ కమిటీ జీవో 317 బాధిత ప్రభుత్వ ఉద్యోగులందరికీ సానుకూలంగా కమిటీ రిపోర్టును అతి త్వరగా ఇచ్చే విధంగా చూడాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవో సెంట్రల్ ఫోరం అసోసియేట్ అధ్యక్షులు కస్తూరి వెంకటేశ్వర్లు, సత్యనారాయణ గౌడ్, ఉపాధ్యక్షులు నరసింహ చారి, సంయుక్త కార్యదర్శి మాధవి, ఈసీ మెంబర్ వంగూరి విజయ్ కృష్ణ, టీఎన్జీవోస్ నల్గొండ జిల్లా కార్యదర్శి శేఖర్ రెడ్డి, అసోసియేట్ అధ్యక్షులు డిఐ రాజు, కోశాధికారి జయరాజు, ఆకునూరి లక్ష్మయ్య, ఆంజనేయులు, ఉపాధ్యక్షులు కొంగల దశరథ, ఎమ్మే అలీమ్ సంయుక్త కార్యదర్శి సైదులు, ఆర్గనైజింగ్ సెక్రటరీ భాస్కర్, బుర్రి కిరణ్ కుమార్ సూర్యాపేట జిల్లా టిఎన్జీవో అధ్యక్షులు జానీ మియా తదితరులు పాల్గొన్నారు.

శేపూరి విజయలక్ష్మీకి గౌరవ డాక్టరేట్

నవతెలంగాణ-చిట్యాల

చిట్యాల మున్సిపాలిటీకి చెందిన శేపూరి విజయలక్ష్మికు ఉస్మానియా యూనివర్సిటీ గౌరవ డాక్టరేట్ ను ప్రదానం చేసింది. ప్రొఫెసర్ ఏ కృష్ణ శైలజ నేతృత్వంలో 'ఫార్ములేషన్ అండ్ ఎవల్యూషన్ ఆఫ్ గ్యాస్ట్రో రిటైన్టివ్ ఫ్లోటింగ్ మైక్రో స్ఫియర్స్ ఆఫ్ యాంటీ హైపర్ టెన్సివ్ డ్రగ్స్' అనే అంశంపై తాను చేసిన పరిశోధనకు గాను ఆమె డాక్టరేట్‌ను అందుకున్నారు. తనకు డాక్టరేట్ లభించిన సందర్భంగా ఉస్మానియా యూనివర్సిటీ టెక్నాలజీ కాలేజీ ప్రొఫెసర్స్, కళాశాల సిబ్బంది,విజయలక్ష్మి గారి తండ్రి మాజీ జెడ్పిటిసి శేపూరి యాదయ్య- పూలమ్మ , భర్త మర్రి సునీల్ కుమార్,సోదరి కొంపల్లి శైలజ దివాకర్, సోదరులు శేపూరి మధుసూదన్ రాధిక,శేపూరి రాము రమ్య శేపూరి లక్ష్మణ్‌లు, చిట్యాల మున్సిపాలిటీ నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.

ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయకపోతే కళాశాలలు బంద్

- డిగ్రీ ప్రయివేటు కళాశాల యాజమాన్యాలు రిజిస్ట్రార్‌కు వినతి

నవతెలంగాణ-ప్రాంతీయ ప్రతినిధి నల్లగొండ

మూడేండ్లుగా డిగ్రీ కళాశాలలకు ఫీజు రీయాంబర్స్‌మెంట్ విడుదల చేయని కారణంగా దసరా తరువాత నిరవధికంగా బంద్ చేయడానికి ప్రయివేట్ డిగ్రీ కళాశాలల నిర్ణయం తీసుకున్నట్లు శనివారం మహాత్మాగాంధీ విశ్వవిద్యాలయం రిజిస్టర్‌కు వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో మారం నాగేందర్‌రెడ్డి, టి.శ్రీహాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వెంకటస్వామి జీవితం ఆదర్శనీయం



- కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్

నవతెలంగాణ-సూర్యాపేట

కేంద్ర మాజీ మంత్రి వెంకటస్వామి నిస్వార్థంగా ప్రజా సేవకు అంకితమై తన రాజకీయ జీవితంలో ఎంతో మందికి ఆదర్శప్రాయంగా నిలిచారని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్ తెలిపారు. శనివారం స్థానిక మున్సిపల్ కార్యాలయ హాలులో జరిగిన వెంకటస్వామి జయంతిలో ఆయన మాట్లాడారు. వెంకటస్వామి జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారకంగా నిర్వహించుటకు ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వెంకటస్వామి సేవలను స్మరించుకుంటూ, ఆయన ఆశయాలను నేటి తరాలకు అస్త్రశమని పేర్కొన్నారు. మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ మాట్లాడుతూ వెంకటస్వామి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలలో వివిధ శాఖల మంత్రిగా పని చేశారని, సామాజిక న్యాయం కోసం చేసిన కృషి చిరస్థాయిగా నిలుస్తాయని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ శ్రీనివాస్, ఆర్డిఓ వేణుమాధవ్,తహసిల్దార్ శ్యామ్ సుందర్ రేడ్డి, సానిటరి ఇన్ స్పక్టర్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

తల్లిదండ్రుల పట్ల శ్రద్ధ వహించాలి: డీసీపీ



నవతెలంగాణ-మునగాల

పిల్లలందరూ తమ తల్లి దండ్రులను ఇబ్బంది పెట్టకుండా వారి పోషణ పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని మేడ్చల్ జోన్ జిల్లా పోలీసు కమిషనర్ (డిసిపి) నంద్యాల కోటిరెడ్డి అన్నారు. శనివారం ఆయన స్వ గ్రామమైన మాధవరంలో నిర్వహించిన బతుకమ్మ వేడుకల్లో పాల్గొని మాట్లాడారు. కనిపెంచిన తల్లిదండ్రుల ఆరోగ్య సమస్యలను పట్టించుకోవాలని సూచించారు. ఇది యువతరం కనీస బాధ్యత అని గుర్తుచేశారు. అంతకు ముందు తెలంగాణ స్టేట్ ఆల్ సీనియర్ సిటిజన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విడుదలైన పిలుపు మాస పత్రికను అవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సిటి జన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆరె రామకృష్ణారెడ్డి, గుడుగుంట్ల విద్యాసాగర్ పాల్గొన్నారు.

21 నుంచి ఐద్వా రాష్ట్ర మహాసభలు

- ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మీ



నవతెలంగాణ-సూర్యాపేట

ఈ నెల 21,22,23 తేదీలలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) రాష్ట్ర 4వ మహాసభలను జయప్రదం చేయాలని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి పిలుపునిచ్చారు. శనివారం స్థానిక మల్లు వెంకట నరసింహారెడ్డి భవన్ జరిగిన జిల్లా ఐద్వా మూడవ జిల్లా మహాసభలో ఆమె మాట్లాడారు. దేశంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళలపై దాడులు అత్యాచారాలు హత్యలు పెరిగాయని విమర్శించారు. మహిళలపై అత్యాచారాలు చేసిన వారిని బీజేపీ ప్రభుత్వం రక్షిస్తుందన్నారు. బీజేపి పాలిత రాష్ట్రాలలో మతోన్మాదంతో మహిళలు తినే ఆహారం మీద,కట్టుకునే బట్టల మీద,ఆచార వ్యవహారాల మీద ఆంక్షలు విధిస్తూ మహిళలను బానిసలుగా చూస్తున్నారని ఆమె విమర్శించారు.కేంద్ర ప్రభుత్వం మహిళా సాధికారిక చట్టం చేయాలని డిమాండ్ చేశారు. పేద మహిళలందరికీ నెలకు 2500 రూపాయలు ఇస్తామని రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రకటించిందని,అధికారంలోకొచ్చి పది నెలలు అవుతున్న ఇచ్చిన హామీని అమలు చేసిన పాపాన పోలేదన్నారు.సామాజిక పింఛన్లు 2000 రూపాయల నుండి నాలుగు వేలకు పెంచాలన్నారు. వ్యవసాయ కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం ఇస్తామన్న12000 వెంటనే ఇవ్వాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం పదివేల కోట్ల రూపాయల ప్యాకేజీ ప్రకటించి మహిళలకు ఉచిత విద్య, వైద్యం, రక్షణ కల్పించాలన్నారు. డ్వాక్రా మహిళలకు వడ్డీ లేని రుణం ఇవ్వాలని కోరారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న మహిళా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా మహిళలు పోరాటానికి సిద్ధం కావాలని పేర్కొన్నారు.ఈ మహాసభల ప్రారంభ సూచికంగా ఐద్వా జెండాను ఐద్వా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కె ఎన్ ఆశలత ఆవిష్కరించారు. ఈ మహాసభలకు అధ్యక్ష వర్గంగా మద్దెల జ్యోతి, సురభి లక్ష్మి లు వ్యవహరించారు.ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి మేకన బోయిన సైదమ్మ, ఐద్వా జిల్లా నాయకురాలు మద్దెల జ్యోతి, తంగేళ్ల వెంకట చంద్ర, జూలకంటి విజయలక్ష్మి,షేక్ కజాబి ,త్రివేణి, నారాయణమ్మ దేవి రెడ్డి జ్యోతి,ఎడమ పద్మ, అండం వెంకటమ్మ తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యురాలు కొప్పుల రజిత తదితరులు పాల్గొన్నారు.

అక్రమార్కులతో చేతులు కలిపితే చర్యలు

- మల్టీజోన్-2 ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ సత్యనారాయణ



నవ తెలంగాణ-సూర్యాపేట

అక్రమ వ్యాపారాలకు పోలీసులు ప్రత్యక్షంగా పరోక్షంగా సహకరిస్తే అలాంటి వారిపై శాఖా పరమైన కఠిన చర్యలు తీసుకుంటామని మల్టి జోన్-2 ఐజిపి సత్యనారాయణ హెచ్చరించారు. శనివారం రాత్రి జిల్లా కేంద్రంలో పట్టణ పోలీసు స్టేషన్, అంతరాష్ట్ర సరిహద్దు చెక్ పోస్టులు పరిశీలించిన అనంతరం జిల్లా పోలీసు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మల్టీజోన్-2 పరిధిలో 22 ప్రాంతాలలో చెక్ పోస్టులు ఏర్పాటు చేశామని తెలిపారు. అదేవిధంగా ఆంధ్రప్రదేశ్ సరిహద్దుగా ఉన్న తెలంగాణా గేట్ వేగా ఉన్న నల్గొండ, సూర్యపేట జిల్లాలలో అంతరాష్ట్ర చెక్ పోస్టులు ఉన్నాయన్నారు. ఏఓబి నుండి వస్తున్న గాంజాపై స్పెషల్ నిఘా ఉన్నదన్నారు. అక్రమ రవాణా పై సూర్యాపేట, నల్గొండ జిల్లాల ఎస్పీలు చర్యలు తీసుకుంటున్నారని చెప్పారు. తెలంగాణ రాష్ట్ర పోలీసులు, తెలంగాణ రాష్ట్ర యాంటీ నార్కోటిక్ బ్యూరో తీసుకున్న చర్యల వల్ల చాలావరకు గంజాయి సరఫరా వినియోగం తగ్గిందన్నారు. పిడిఎఫ్ రైస్ అక్రమంగా రవాణా చేస్తున్న వారిపై కఠినంగా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. పూర్తి స్థాయిలో అంతరాష్ట్ర సరిహద్దు వెంట అక్రమ రవాణాను నిరోధించడానికి సూర్యాపేట జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్, నల్గొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్‌లు క్షేత్ర స్థాయిలో పర్యవేక్షణ చేస్తూ పటిష్టంగా పని చేస్తున్నారన్నారు. పోలీసులకు ప్రజలు సహకరిస్తూ శాంతిభద్రతల పరిరక్షణ లో భాగస్వామ్యం కావాలని కోరారు.జిల్లాకు విచ్చేసిన సందర్భంగా ఐజి ని జిల్లా ఇంచార్జీ ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపిఎస్, అదనపు ఎస్పీ నాగేశ్వరరావు పుష్పగుచ్ఛం ఇవ్వగా గౌరవ వందనంతో పోలీసులు స్వాగతం పలికారు.ఈ సమావేశంలో జిల్లా ఇంఛార్జి ఎస్పీ శరత్ చంద్ర పవార్, అదనపు ఎస్పీ నాగేశ్వరరావు, డీఎస్పీ రవి, డి.సి.ఆర్.బి డిఎస్పీ మట్టయ్య, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ వీర రాఘవులు,అర్ఐ లు,సిఐ లు పాల్గొన్నారు.

కడవరకు నిలబడిన పోరాడిన మహనీయులు వెంకటస్వామి

- అదనపు కలెక్టర్ బీఎస్ లత

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్



పేదల తరుపున కడవరకు నిలబడి పోరాడిన మహనీయులు గడ్డం వెంకటస్వామి అని జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్ లత అన్నారు. శనివారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో నిర్వహించిన గడ్డం వెంకటస్వామి 95వ జయంతి వేడుకలలో ఆమె పాల్గొని మాట్లాడారు. గడ్డం వెంకటస్వామి గుడిసెలలో నివసిస్తున్న పేదల తరుపున నిరంతరం పోరాడి వారికి ఇల్లులు నిర్మించేవరకు కృషి చేసి గుడిసెల వెంకటస్వామిగా, కాకాగా ప్రజల మనస్సులో స్థానం పొందారని అలా స్థానం పొందటం అతి కొద్ది మందికే సాధ్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో డియం డబ్ల్యు ఓ నరసింహారావు, డి వై ఎస్ ఓ రాంచందర్ రావు, డి యస్ సి డబ్ల్యు ఓ లత,పరిపాలన అధికారి సుదర్శన్ రెడ్డి, సూపరిటీడెంట్ పద్మారావ్, డిటిడిఓ శంకర్, టి యన్ జి ఓ కార్యదర్శి శ్యామ్,నాయకులు దేవరశెట్టి సత్యనారాయణ, స్టాలిన్,అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నాగారం: మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శనివారం జి వెంకటస్వామి జయంతి వేడుకలను ఎంపీడీవో దారా శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏపీవో రవి సూపర్డెంట్ ముత్తయ్య ఈసి ముక్కంటి టిఏరాంనరేష్ హైమావతి జంగయ్య పాల్గొన్నారు.

తిరుమలగిరి: మున్సిపల్ కార్యాలయంలో శనివారం మాజీ కేంద్ర కార్మిక శాఖ మంత్రి వర్యులు స్వర్గీయ గడ్డం వెంకట స్వామి జయంతి సందర్భంగా మున్సిపల్ చైర్మన్ శాగంటి అనసూయ రాములు వారి చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ శాగంటి అనసూయ రాములు, కమీషనర్ మామిడి బుచ్చిబాబు మాట్లాడుతూ 1929 అక్టోబర్ 5వ తేదీన జన్మించిన గరీబోళ్ళ లీడర్, కార్మిక యోధుడు, 'కాకా' గా ప్రజల యాదిలో శాశ్వతంగా గుర్తుండిపోయిన ప్రజానాయకుడు గడ్డం వెంకటస్వామి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, శానిటరీ ఇన్స్ పెక్టర్, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్, వార్డు ఆఫీసర్లు, బిల్ కలెక్టర్లు, మున్సిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరి వివరాలు డిజిటల్ కార్డులో నమోదు చేయాలి

- జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్



నవతెలంగాణ-సూర్యాపేట

కుటుంబంలోని ప్రతి ఒక్కరి వివరాలు కుటుంబ డిజిటల్ కార్డులో నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్ అన్నారు. శనివారం స్థానిక 37వ వార్డులోని ఓరుగంటి పుష్పవతి, సూర్యనారాయణ ఇంటి వద్ద జరిగుతున్న కుటుంబ డిజిటల్ కార్డు సర్వేని ఆయన పరిశీలించి మాట్లాడారు. సూర్యాపేట నియోజకవర్గంలో పైలెట్ ప్రాజెక్ట్ కింద 37వ వార్డ్‌లో 5 బృందాలు సర్వే చేస్తున్నారని, బృందాలు ప్రతి ఇంటికి వెళ్ళి వివరాలు సేకరించాలని పేర్కొన్నారు. ఎట్టి పరిస్థితుల్లో ఎ ఒక్కరిని వదిలిపెట్టకూడదని అధికారులకి సూచించారు. ఒకే ఇంటిలో ఇద్దరు కుమారులు ఉండి వారికి వివాహం జరిగితే రెండు ప్రత్యేక కుటుంబాలుగా గుర్తించి వారి వివరాలను రెండు ప్రత్యేక డిజిటల్ కార్డులలో నమోదు చేయాలని కోరారు. అలాగే సర్వే కి వెళ్ళినప్పుడు ఇంట్లో ఎవరు లేకపోతే వారికి ఫోన్ ద్వారా సమాచారం ఇచ్చి మరుసటి రోజు అందుబాటులో ఉండమని చెప్పి మరల సర్వే బృందాలు వెళ్ళి వారి వివరాలను ఎలాంటి పొరపాట్లు జరగకుండా జాగ్రత్తగా నమోదు చేయాలని సూచించారు .ప్రజలు అధికారులకి సహకరించి సర్వే విజయవంతం అయ్యేలాగా చూడాలని ఇప్పటివరకు 37 వ వార్డు లో 501 గృహలలో సర్వే పూర్తి చేయటం జరిగిందని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ డి ఓ వేణు మాధవ్, తహసీల్దార్ శ్యామ్ సుందర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, సూపర్ వైజర్లు శ్వేత, జానకిరాంరెడ్డి, సిఓలు, ఆర్పిలు, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అసంఘటితరంగ కార్మికులకు రూ.26 వేలు వేతనం ఇవ్వాలి



- సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు

నవతెలంగాణ-సూర్యాపేట

అసంఘటితరంగ కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, పెరుగుతున్న ధరలను నియంత్రించి దానికి అనుగుణంగా కార్మికుల వేతనాలు పెంచాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. శనివారం స్థానిక నలంద కాలేజ్ ఆవరణలో ఎం రాంబాబు అధ్యక్షతన జరిగిన సీఐటీయూ జిల్లా విస్తృత సమావేశంలో ఆయన మాట్లాడారు. మధ్యాహ్నం భోజన కార్మికులకు పెండింగ్ బిల్లులు తక్షణమే విడుదల చేయాలని పేర్కొన్నారు. భవన నిర్మాణ కార్మికుల వెల్ఫేర్ బోర్డు నిధులను ప్రైవేటు ఇన్సూరెన్స్ కంపెనీలకు ఇవ్వద్దని తెలిపారు. ప్రభుత్వమే వెల్ఫేర్ బోర్డు ద్వారా కార్మికులకు నేరుగా సంక్షేమ పథకాలు అందించాలని పేర్కొన్నారు. గ్రామ పంచాయతీ ,మున్సిపల్ కార్మికులకు పనిభారం తగ్గించి ప్రతి నెల సకాలంలో జీతాలు చెల్లించాలని తెలిపారు. వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ కాంట్రాక్ట్ ఉద్యోగులకు కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని వేతనాలు పెంచాలని కోరారు. ఎన్నికలకు ముందు ప్రభుత్వం ఇచ్చిన హామీని అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిఐటియు జిల్లా కార్యవర్గ సభ్యులు కె వెంకటనారాయణ, యల్క సోమయ్య గౌడ్, జిల్లా కమిటీ సభ్యులు మిట్ట గడుపుల ముత్యాలు, రణపొంగు కృష్ణ, వట్టపు సైదులు, బచ్చలకూర స్వరాజ్యం, యాతాకుల వెంకన్న ,వల్లపు దాసు సాయికుమార్, వజ్జ అవిలయ్య ,బొజ్జ సైదయ్య, అనంతుల మల్లయ్య ,ఎస్ రేణుక, వీరబాబు, శేఖర్, లింగయ్య, నాగేశ్వరరావు, యర్రయ్య, జానీపాషా తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై సమరశీల పోరాటాలు



- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నాగారపు పాండు

నవతెలంగాణ-హుజూర్‌నగర్‌రూరల్

ప్రజా సమస్యల పరిష్కారం కోసం పార్టీ శ్రేణులు సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నాగారపు పాండు పిలుపునిచ్చారు. శనివారం హుజూర్‌నగర్ మండల పరిధిలోని గోపాలపురం సీపీఐ(ఎం) గ్రామ శాఖ మహాసభలో పాల్గొని ఈ విధంగా ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యుడు దుగ్గి బ్రహ్మం, మండల కార్యదర్శి పోసనబోయిన హుస్సేన్, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు శీలం శ్రీను, టౌన్ నాయకులు, రేపాకుల మురళి, గోపాలపురం శాఖ మహాసభ సందర్భంగా తిరిగి ఏకగ్రీవంగా శాఖ కార్యదర్శి సిద్దిల వెంకటయ్యని ఎన్నుకున్నారు. శాఖ సభ్యులు సీపీఎం సీనియర్ నాయకులు చీకూరి, తిరపయ్య, మండల కమిటీ సభ్యులు చందా బిక్షం, శాఖ సభ్యులు అన్నపునేని మాధవరావు, వీరమల్ల చిన్న సాయిలు కాలువ వెంకటేశ్వర్లు, చీకూరి నాగేంద్రమ్మ, చందాల వాణి, సిద్దిల గోపయ్య, అనంతల వెంకటనారాయణ, నరసయ్య, వెంకటయ్య పాల్గొన్నారు.

దిగజారుడు రాజకీయాలకు నిదర్శనం

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టి పెళ్లి సైదులు

నవతెలంగాణ-మోతె



అధికార, ప్రధాన ప్రతిపక్ష పార్టీల నాయకులు వ్యాఖ్యలు దిగజారుడు రాజకీయాలకు నిదర్శనమని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు అన్నారు. శనివారం మండల పరిధిలోని సిరికొండ గ్రామంలో జరిగిన సీపీఐ(ఎం) శాఖ మహాసభకు హాజరై ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో రాజకీయ పరిస్థితులు చూస్తుంటే ఒకరిపై ఒకరు అసభ్య పదజాలం వాడడం చూస్తుంటే రాజకీయాల్లో నైతిక విలువలు రోజురోజుకు దిగజారుతున్నాయని అనడానికి కారణం గత రెండు రోజులుగా జరుగుతున్న పరిణామాలే నిదర్శనం అని అన్నారు. బిక్యా తండా గ్రామానికి చెందిన బానోత్ వెంకటేష్ సీపీఐ(ఎం)లో చేరారు. ఆయనకు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులుమట్టిపల్లి సైదులు ఎర్ర కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం పార్టీ గ్రామ కార్యదర్శిగా కాంపాటి శ్రీనును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల కమిటీ సభ్యులు మీసాల వెంకన్న అధ్యక్షతన జరిగిన ఈ శాఖ మహాసభలో మండల కమిటీ సభ్యులు గుంట గాని ఏసు, కాంపాటి శ్రీను, చర్లపల్లి మల్లయ్య, బానోతు లచ్చిరాం కిన్నెర పోతయ్య, బూడిద లింగయ్యవ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకురాలు జంపాల స్వరాజ్యం, నాయకులు కాంపాటి జానయ్య, పిడమర్తి అశోక్, బోడపట్ల హుస్సేన్, బానోత్ రమేష్, వెంకటేష్, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు అక్కినపల్లి వినయ్ పాల్గొన్నారు.

ప్రజల సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందించాలి

- సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు నర్సింహారావు



నవతెలంగాణ-చిలుకూరు

కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో ప్రజల సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందించాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు జె నరసింహారావు అన్నారు. శనివారం మండలంలోని కొండాపురం గ్రామంలో ఆ పార్టీ మండల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అడ్డగోలు వాగ్దానాలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ అమలు చేయాల్సిన పథకాలను అమలు చేయకుండా కాలయాపన చేస్తుందన్నారు వర్షాలకు నష్టపోయిన రైతులకు నష్టపరిహారం నేటి వరకు ఇవ్వలేదన్నారు ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించి అని రంగాలలో అభివృద్ధికి పాటుపడాలని సూచించారు. బేతావోల్ మాజీ ఎంపీటీసీ బత్తిని అలివేలు వెంకటయ్య అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు వేనేపల్లి వెంకటేశ్వరరావు సిపిఎం మండల కార్యదర్శి నాగాటి రాములు నారసాని వెంకటేశ్వర్లు బుడిగం రామారావు గద్దపాటి కిరణ్ యాదాల వీరస్వామి భాష్యం లింగస్వామి వై లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆశా కార్యకర్తల సమస్యల పరిష్కారానికి కృషి

- ఐఎన్‌టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎరగాని నాగన్న గౌడ్

నవతెలంగాణ-హుజూర్‌నగర్

ఆ పరిష్కృతంగా ఉన్న ఆశా కార్యకర్తల సమస్యల పరిష్కారానికి ఐఎన్‌టీయూసీ కృషి చేస్తుందని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎరగని నాగన్న గౌడ్ అన్నారు. ఫ్రెండ్ షిప్ మినిస్ట్రీస్ తెలంగాణ సంస్థ వివిధ రంగాలకు సేవ చేస్తున్న వారికి అందించే విశిష్ట డాక్టరేట్ పురస్కారానికి ఎరగని నాగన్న గౌడ్‌ని ఎంపిక చేయటం పట్ల తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ హుజూర్నగర్ శాఖ ఆధ్వర్యంలో సన్మానించి అభినందనలు తెలిపి మాట్లాడారు. హుజూర్నగర్ పట్టణంలో ఐటిఐ కళాశాల కు భవన నిర్మాణానికి 14 కోట్లు విడుదల చేయించిన మంత్రి ఉత్తంకుమార్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య ఉద్యోగుల సంఘం రాష్ట్ర నాయకులు ఇందిరాల రామకృష్ణ ఉదయగిరి శ్రీనివాస్ ఐఎన్‌టీయూసీ నియోజకవర్గం అధ్యక్షులు బెల్లంకొండ గురువయ్య కార్యదర్శి చింతకాయల రాము పట్టణఅధ్యక్షులు రామరాజు ఆశా సంఘం నాయకులు జానకి నిర్మల సబితా సంధ్య పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

కోదాడటౌన్: ఆధ్యాత్మిక కార్యక్రమాలతో సమాజం సుభిక్షంగా ఉంటుందని సర్వేజనా ఫౌండేషన్ వ్యవస్థాపకులు బండారు కవిత అమరేందర్ రెడ్డి అన్నారు. శనివారం కోదాడ పట్టణంలోని నయా నగర్ లో దేవి శరన్నవరాత్రుల సందర్భంగా ఏర్పాటుచేసిన దుర్గామాత విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మహా అన్నదానానికి దాతగా నిలిచి అన్నదానాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో విద్యావేత్త బాణాల వసంత వెంకటరెడ్డి, బండారు అమరేందర్ రెడ్డి, నారాయణరెడ్డి నయా నగర్ దుర్గామాత ఉత్సవ కమిటీ సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

సూర్యాపేట: దానాలన్నింటిలో అన్నదానం గొప్పదని బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు మోత్కూరి సందీప్, మాజీ కౌన్సిలర్ ఎలుగూరి అలివేలు చంటి బాబు, నాయకులు జమాల్పూర్ పండరీలు అన్నారు. దేవి శరన్నవరాత్రి మహెూత్సవాల్లో భాగంగా శనివారం స్థానిక 22వ వార్డులో నెలకొల్పిన అమ్మవారి విగ్రహం వద్ద గొబ్బిళ్ళ కరుణాకర్, శివ నాయుడు, సతీష్ నాయుడు వీరేష్ నాయుడు ఆధ్వర్యంలో కొప్పుల సతీష్ సౌజన్యంతో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్నీ వారు ప్రారంభించి మాట్లాడారు. గత 18 సంవత్సరాలుగా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించుకోవడం అభినందనీయమని అన్నారు.

తిరుమలగిరి: బతుకమ్మ పండుగను పురస్కరించుకొని తిరుమలగిరి మండల కేంద్రంలోని ఉషశ్రీ ఒకేషనల్ కళాశాలలో శనివారం విద్యార్థినిలు బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉషశ్రీ కళాశాల ప్రిన్సిపాల్ పాలబిందెల శ్రీనివాస్ మాట్లాడుతూ రంగురంగు పూలతో జరుపుకునే ఈ బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతికి ప్రతీక అని అన్నారు ఈ కార్యక్రమంలో అధ్యాపకులు రాజు, ప్రభాకర్, శ్రీను, సీమ, తిలక్ ఉన్నారు.

నాగారం: అనుమతిలేని లేఅవుట్స్ ప్లాట్లను రెగ్యులరైజ్ చేసుకోవాలని ఎంపీడీవో దారా శ్రీనివాస్ అన్నారు శనివారం నాగారం మండల ఆయా గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న అనుమతి లేని లేఔట్స్ ప్లాట్ల దరఖాస్తులను విచారణ ఇరిగేషన్ రెవిన్యూ పంచాయతీ కార్యదర్శులు సమక్షంలో జరుపుతున్నారని దరఖాస్తులు చేసుకున్న వారు సరైన ఆధారాలు చూపించి వాటిని రెగ్యులరైజ్ చేసుకోవాలని సూచించారు రెగ్యులరైజ్ చేసుకో ని వారికి భవిష్యత్తులో ఇబ్బంది అవుతుందని పేర్కొన్నారు ప్రతి ఒక్కరి అవకాశం సద్విని చేసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఏఈ నవీన్ రెడ్డి పంచాయతీ కార్యదర్శులు దావుల సతీష్ నజీర్ పాల్గొన్నారు.

ఆత్మకూర్ ఎస్: పాత కక్షలు దృష్టిలో ఉంచుకొని వ్యక్తిపై దాడి చేసి గాయపరిచిన వారిపై కేసు నమోదు చేసినట్లు స్టేషన్ హౌస్ ఆఫీసర్ రత్నావత్ శంకర్ నాయక్ తెలిపారు. మండల పరిధిలోని ఏనుభాముల గ్రామానికి చెందిన కలకోట్ల మురళి ఇటీవల వర్షం వచ్చిన సమయంలో పొలం వద్ద నీళ్ల అధిక మొత్తంలో నిలిచి ఉండడంతో బయటికి వెళ్లడానికి జెసిపితో గాతు పెట్టాడు. కాగా శనివారం చేను వద్దకు వెళ్ళిన మురళిని ఘాతు ఎందుకు పెట్టినవ్ అని అదే గ్రామానికి చెందిన కలకోట్ల శ్రీను సతీష్ లు ఘర్షణపడి మురళిని రాయితో కొట్టగా తలకు తీవ్ర గాయాలయ్యాయి. మురళి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు స్టేషన్ హౌస్ ఆఫీసర్ రత్నావత్ శంకర్ నాయక్ తెలిపారు.

నూతనకల్: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ల్యాండ్ రెగ్యులేషన్ స్కీమ్ ను గతంలో ఎల్ఆర్ఎస్ కోసం దరఖాస్తు చేసుకున్నవారు సద్వినియోగం చేసుకోవాలని తహసిల్దార్ శ్రీనివాసరావు ఎంపీడీవో సునిత అన్నారు.. శనివారం మండల కేంద్రంలో సర్వే నెంబర్ 77 లో ఇంటి స్థలానికి 2020లో ఎల్ ఆర్ ఎస్ కు దరఖాస్తు చేసుకున్న వారి భూముల దగ్గరికి వెళ్లి సర్వే చేసి ఆన్లైన్ నమోదు చేస్తున్నట్లు తెలిపారు, ఈ కార్యక్రమంలో రెవిన్యూ ఇన్స్పెక్టర్ అసన్, ఇరిగేషన్ మహేందర్ పంచాయతీ కార్యదర్శి రవిశర్మ శంభయ్య పాల్గొన్నారు.

అమరవీరుల స్ఫూర్తితో ఐక్య పోరాటాలు

- ఆర్టీసీ కార్మిక సంఘాలు



నవతెలంగాణ-సూర్యాపేట

ఆర్టీసీ రక్షణ కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం తమ ప్రాణాలను అర్పించిన 38 మంది కార్మికుల స్ఫూర్తితో వారి ఆశయ సాదనకు కార్మికులందరూ ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని కార్మిక సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. 2019 లో జరిగిన 55 రోజుల ఆర్టిసి సమ్మె సందర్భంగా అమరులైన కార్మికులకు శనివారం స్థానిక డిపోలో ఆర్టీసీ రక్షణ కార్మికుల త్యాగాల దినం చేపట్టి అమరుల చిత్రపటాలకు పూలమాల వేసి వారు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ 2019లో జరిగిన 55 రోజుల ఆర్టీసీ సమ్మె పోరాటం చరిత్రలో నిలిచి పోయిందన్నారు. సంస్థ రక్షణ కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం, ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పోరాటం చేసి ప్రైవేటీకరణను తాత్కాలికంగా ఆపివేయగలిగామని నేటికీ ప్రయివేటీకరణను శరవేగంగా అమలుకు ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. నాటి నుండి నేటి వరకు ఆర్టీసీలో ప్రజాతంత్ర హక్కులను యాజమాన్యం కాలరాస్తుందన్నారు. 173 నెలల డిఎ ఏరియల్స్‌ని చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రజా అవసరాల మేరకు బస్సులను పెంచి ఖాళీగా ఉన్న అన్ని కేటగిరీల పోస్టులను భర్తీ చేయాలన్నారు. ప్రభుత్వ హామీలు నీటి మూటలుగానే మిగిలిపోయాయని ప్రభుత్వ హామీ మేరకు యూనియన్ల కార్యకలాపాలు ఆర్టీసీలో నిర్వహించే విదంగా ప్రభుత్వం ప్రకటన చేయాలనీ డిమాండ్ చేశారు. సిసిఎస్ కు ఎన్నికలు నిర్వహించి అన్ని రకాల బకాయిలను చెల్లించాలని పేర్కొన్నారు. అనేక సమస్యలతో సతమవుతమవుతున్న కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కార్మిక సంఘాల నాయకులు ఎస్ ఎస్ గౌడ్, బత్తుల సుధాకర్, లచ్చయ్య ,ధోన్ వాన్ రవికుమార్,పి యం రావు ఘనీ , సేవ్య, వి.లక్ష్మయ్య, శ్రీకంఠం.భాస్కర్, డేగల రవి, రమేష్, వెంకన్న, శ్రీనివాస్ రెడ్డి, నరేష్, కోటయ్య, రమేష్, వేమారెడ్డి ,మున్నీరు ,జాఫర్ ,శ్రీదేవి ,ఉమామహేశ్వరి,బేగం, సునీత, కరుణ, నజియా పాల్గొన్నారు.

పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధించాలి

నవతెలంగాణ-సూర్యాపేట



సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధించాలని ఎస్టీటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అరికెల వెంకటేశం డిమాండ్ చేశారు. శనివారం స్థానిక సంఘ కార్యాలయంలో రాష్ట్ర కార్యదర్శి మన్నూరు నాగన్న అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రాథమిక పాఠశాలల్లో సర్దుబాటు పేరుతో వచ్చిన జీవో నెంబర్ 25 అశాస్త్రీయంగా ఉందని, ఆ జీవోను సవరించాలని అన్నారు. బదిలీ అయి రిలీవ్ కానీ ఉపాధ్యాయులను రిలీవ్ చేసిన తర్వాతనే సర్దుబాటు చేయాలని డిమాండ్ చేశారు. ప్రతి ప్రాథమిక పాఠశాలకు కనీసం ఇద్దరు ఎస్టీటీలు,ఒక పీఎస్ హెచ్ఎంను నియమించాలన్నారు. ఒకటి నుండి 20 మంది విద్యార్థులకు ఇద్దరు ఉపాధ్యాయులు ఉండాలని, ఆ తర్వాత ప్రతి 10 మందికి ఒక ఉపాధ్యాయుడు చొప్పున కేటాయించాలని కోరారు. ఇలా కేటాయించినప్పుడు మాత్రమే ఎఫ్ఎల్ఎన్ అమలు చేయడానికి వీలవుతుందని తెలిపారు.సంఘ రాష్ట్ర కార్యదర్శి మన్నూరు నాగన్న మాట్లాడుతూ ప్రాథమిక విద్యకు ప్రభుత్వం తోడ్పాటు అందించి సౌకర్యాలు కల్పించి, సరిపడా సిబ్బందిని కేటాయించాలన్నారు. డిజిటల్ క్లాసులు ఏర్పాటు చేయాలన్నారు. డిఎడ్, బిఎడ్ కామన్ సీనియారిటీతో పీఎస్ హెచ్ఎంలో పదోన్నతులు కల్పించాలన్నారు. పీఆర్సీలో ఎస్టీటీ, ఎస్ఏల మధ్య వేతన వ్యత్యాసాన్ని తగ్గించాలన్నారు. ప్రాథమిక ప్రాథమిక ఉన్నత పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయులకు ఎమ్మెల్సీ ఓటు హక్కు కల్పించాలని కోరారు. అనంతరం జిల్లా నూతన కమిటీని ఏనుకున్నారు.జిల్లా అధ్యక్షులుగా గుండా రాజశేఖర్, ప్రధాన కార్యదర్శిగా కొండా రామాంజనేయులు,కోశాధికారిగా డీకొండ మహేష్, ఉపాధ్యక్షులుగా చిత్తరంజన్ రెడ్డి, వెంకన్న,అరుణ్ కుమార్, కార్యదర్శులుగా ఏ.రామకృష్ణ,పి.రాంబాబు, ఎం.సైదులు, సిహెచ్.యాదగిరి, ఆడిట్ కమిటీ సభ్యులుగా ఆర్.సుధాకర్, ఉపేందర్, జె.లింగరాజు, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీగా పి.నాగు నాయక్ ప్రచార కార్యదర్శిగా గురజాల కోటయ్య ,రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా మన్నూరు నాగన్న, పొలిశెట్టి ఉపేందర్, జిల్లా కార్యవర్గ సభ్యులుగా గురువారెడ్డి, గంట ఎల్లయ్య, జి.సైదులు, మల్లికార్జున్, వెంకన్నను ఎన్నుకున్నారు.

అంతర్‌జిల్లా దొంగల అరెస్టు

- 10 తులాల బంగారం, 75 తులాల వెండి స్వాధీనం
- వివరాలు వెల్లడించిన డీఎస్పీ రవి



నవతెలంగాణ-సూర్యాపేటరూరల్

తాళం వేసి ఉన్న ఇండ్లను లక్ష్యంగా చేసుకొని దొంగతనాలకు పాల్పడుతున్న అంతర్ జిల్లా దొంగల ముఠాను సూర్యాపేట రూరల్ పోలీసులు అరెస్ట్ చేశారు. శనివారం రూరల్ సీఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో డీఎస్పీ రవి తెలిపిన వివరాల ప్రకారం.. మహబూబాబాద్ జిల్లా నెల్లి కుదురు మండలం మునగల వీడు గ్రామానికి చెందిన దాసరి మురళి, దాసరి జంపయ్య, మాదగోని సుమన్, రాజులకొత్తపల్లి గ్రామానికి చెందిన అంగడి సురేష్‌లు ముఠాగా ఏర్పడి స్థానిక జనగాం క్రాస్ రోడ్డులో దొంగతనం చేసేందుకు వచ్చి ఉండగా, నమ్మదగిన సమాచారం మేరకు పట్టుబడి చేసి విచారించగా 13 ఇండ్లలో దొంగతనాలు చేసినట్లు నేరం అంగీకరించినట్లు చెప్పారు. ఏ1 దాసరి మురళిపై పీడీ యాక్ట్ కేసు నమోదు కాగా చర్లపల్లి జైలులో 15 నెలలు శిక్ష అనుభవించినట్లు పేర్కొన్నారు. నిందితుల నుంచి 10 తులాల బంగారం, 75 తులాల వెండి, 4 సెల్‌ఫోన్‌లు, 1 ఆటో, 2 మోటార్ సైకిల్‌లు స్వాధీనం చేసుకున్నామన్నారు. నేర పరిశోధన చేసిన రూరల్ సీఐ సురేందర్ రెడ్డి, ఎస్ఐ బాలు నాయక్, సిబ్బందిని అభినందించారు. ఈ సమావేశంలో ఏఎస్ఐ వెంకన్న, హెడ్‌కానిస్టేబుల్ ఇరుగు బాబు, ఎండీ అస్గర్ అలీ, చల్లా యాదగిరి, సుదర్శన్, శ్రీరాములు, ఉమా

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
3
యాదాద్రి భువనగిరి
ఆదివారం | అక్టోబర్ 06, 2024 | www.navatelangana.com

సెంట్రింగ్ మేస్త్రీ యూనియన్ అధ్యక్షునిగా చీరాల మహేశ్

నవతెలంగాణ-బొమ్మలరామారం

చెన్నకేశవ సెంట్రింగ్ మేస్త్రీ యూనియన్ నూతన అధ్యక్షులుగా చీరాల మహేష్‌ను ఏకగ్రీవంగా శనివారం ఎన్నుకున్నారు.ఉపాధ్యక్షునిగా బాంద్ర ఐలయ్య,కోశాధికారి జెట్టా రమేష్, ప్రధాన కార్యదర్శి జెట్టా బాలరాజ్,కార్యదర్శి రాగుల భాస్కర్‌ను ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా మహేశ్ మాట్లాడుతూ సెంట్రింగ్ మేస్త్రీలకు ప్రభుత్వం ప్రమాద భీమా సౌకర్యం,హెల్త్‌కార్డులు జారీ చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో చీర మల్లేశం,బండ ఐలయ్య,ప్యారారం లింగయ్య ,శ్రీపతి పోశయ్య,తూముకుంట రాములు, అవిశెట్టి శ్రవణ్ కుమార్,బాబు, శివ,లింగస్వామి, జంగయ్య, పుండరీ,రాజు, మనోజ్,కుమార్, తదితరులు పాల్గొన్నారు.



ఇసుక వేలం పాట రూ. 27, 500

నవతెలంగాణ-రాజపేట

రాజపేట మండలం కుర్రారం గ్రామంలో కనుగొన్న 31 ట్రిప్పుల ఇసుకను శనివారం తహసీల్దార్ దామోదర్ సమక్షంలో వేలంపాట నిర్వహించారు.ఆర్ఐ నర్సింహులు వేలం పాట నిర్వహించగా ఐదుగురు రూ.5వేల చొప్పున చెల్లించి పాల్గొన్నారు.ఇందులో నందకృష్ణ రూ.27500కు రెండు ఇసుక డంప్‌లను వేలంపాట ద్వారా దక్కించుకున్నాడు.పూర్తి డబ్బులు చెల్లించిన తర్వాత ప్రత్యేక ప్రొసీడింగ్ కాపీని అందజేయనున్నట్లు తహసీల్దార్ చెప్పారు.కుర్రారం గ్రామ ట్రాక్టర్లకు ఇసుక రవాణా అనుమతి ఇవ్వద్దని గ్రామస్తులు తహసీల్దార్‌ను కోరగా ఆయన అందుకు అంగీకరించారు.

ఇంటి స్థలాల వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని ధర్నా

నవతెలంగాణ-బీబీనగర్

బీబీనగర్ గ్రామపంచాయతీ పరిధిలోని ఇందిరమ్మకాలనీ, లెప్రసీ కాలనీ, రంగాపురం కాలనీవాసులు తమ ఇంటి స్థలాల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని శనివారం గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద సీపీఐ(ఎం) పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా రైతుసంఘం జిల్లా సహాయ కార్యదర్శి కోమటిరెడ్డి చంద్రారెడ్డి మాట్లాడారు. కాలనీవాసులు నాలుగైదేండ్ల నుండి మొత్తంగా నిర్మాణం చేసుకొని ఇంటి యొక్క ఆస్తిపన్నును గ్రామపంచాయతీ చెల్లించినప్పటికీ వారి వివరాలను ఆన్‌లన్‌లో నమోదు చేయకుండా ఆఫ్‌లైన్‌లో నమోదు చేయడం సరికాదన్నారు. పంచాయతీరాజ్ చట్టం ప్రకారం ఇంటి యొక్క ఆస్తిపన్ను చెల్లించిన వెంటనే ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని నిబంధన ఉన్నప్పటికీ నమోదు చేయకపోవడం పలు అనుమానాలకు తావిస్తుం దన్నారు.ఈ విషయంపై పంచాయతీ కార్యదర్శి తాను సరైన సమాధానమన్నారు. ఇప్పటికైనా ఈ విషయంలో ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని గ్రామ పంచాయతీలో జరుగుతున్న అవకతవకలను సరిచేసి ఇంటిపన్ను చెల్లించిన వారందరి వివరాలను వెంటనే ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం పంచాయతీ కార్యదర్శి వినతిపత్రం అందజేశారు.ఈకార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి గాడి శ్రీనివాస్, పట్టణ కార్యదర్శి ఓవల్ దాస్ సతీష్, దండబోయిన శ్రీశైలం, కందులనవీన్, చెంచులసురేందర్, స్వప్న, పల్లెపురాజమ్మ, ముత్యాలమ్మ, దేవేందర్‌సింగ్, దున్నపోతుల మల్లమ్మ, లక్ష్మి, రేణుక,ఎల్లమ్మ పాల్గొన్నారు.



బీటీరోడ్డు నిర్మాణపనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

భువనగిరి మండలంలోని పచ్చర్లబోడుతండా, సూరేపల్లితండా వయా బీబీనగర్ మండలం జంపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని చందునాయక్ తండా వరకు బీటీ రోడ్డు నిర్మాణపనులకు శనివారం భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి శంకుస్థాపన చేశారు.అనంతరం భువనగిరి మండలంలో సూరెపల్లి, ఆకుతోటబావితండా, పచ్చర్లబోడుతండా కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షులు చెవ్వలనరేష్, కేతావత్ ఉమ్లానాయక్, బానోతు నర్సింహా నాయక్ అధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు వేర్వేరుగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు.ఎన్నో రోజులుగా పెండింగ్‌లో ఉండి అసలు ఈ జన్మలో సూరేపల్లి నుండి చందుగాని తండా వరకు బీటీ రోడ్డు నిర్మాణం అవుతుందా లేదా అది కలగానే మిగిలిపోతుందా ..? అని ప్రశ్నార్థకంగా మారిన సమయంలో ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి గత అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు నేడు నిధులు మంజూరు చేసి శంకుస్థాపన చేయడంతో ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. గిరిజన గ్రామ సమస్యల పరిష్కారం కోసం ఎమ్మెల్యే ప్రత్యేక చొరవ తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు పిట్టల రజిత, మాజీ ఎంపీటీసీ గోవర్ధన్, మాజీ ఉపసర్పంచ్ కాసుల పాండురంగం, గ్రామ శాఖ ఉపాధ్యక్షులు మధుగాని వెంకటేష్, రామకృష్ణ, మద్ది వెంకటనర్సింహారెడ్డి, ఎండీ.గులాం రసూల్, చెవ్వాల హరికృష్ణ, వంగూరి కిరణ్ పాల్గొన్నారు.



కష్టపడి చదివినప్పుడే ఉత్తమ ఫలితాలు

● ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి

నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి

కష్టపడి ఇష్టపడి చదివి ఉత్తమ ఫలితాలు సాధించినప్పుడు సమాజంలో మంచి గుర్తింపు లభిస్తుందని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్‌రెడ్డి అన్నారు శనివారం మున్సిపల్ పట్టణ పురపాలక కేంద్రంలో బాలాజీ ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించిన గౌతమి గ్రామర్ హైస్కూల్ 25 వసంతాలు పూర్తిచేసుకున్న సందర్భంగా నిర్వహించిన సిల్వర్ జూబ్లీ ఉత్సవాలకు ముఖ్యఅతిథిగా హాజరై ఆయన మాట్లాడారు.విద్యార్థులు చదువుతో పాటు ఆయా రంగాల్లో ముందుండాలని సూచించారు.సమాజాన్ని మార్చే శక్తి నేటి యువతకు ఉంటుందన్నారు.పురపాలక కేంద్రంలో ఉన్న గౌతమి గ్రామర్ హైస్కూల్ కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా విద్యను బోధిస్తూ ప్రతి సంవత్సరము పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలను సాధించిందని విద్యార్థులకు స్పోకెన్ ఇంగ్లీష్ ద్వారా చదువును అభ్యసించడం పట్ల పాఠశాల మేనేజ్మెంట్ రావుల జంగయ్య లక్ష్మి, ఉపాధ్యాయులను అభినందించారు.ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయుల బృందం ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్‌రెడ్డిని ఘనంగా సత్కరించింది.అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువుర్ని అలరించాయి.గతంలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు.ఈ కార్యక్రమంలో ట్రస్మా అధ్యక్షులు అచ్చయ్య, కాంగ్రెస్ మండలపాక మల్లేష్‌యాదవ్, జిల్లా ఉపాధ్యక్షులు సామ మధుసూదన్‌రెడ్డి, పట్టణఅధ్యక్షులు భారత లవకుమార్, బండియాదగిరి, జిల్లానాయకులు ఉప్పునూతల వెంకటేష్‌యాదవ్,ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



సీపీఐ సీనియర్ నాయకుడు మృతి

నవతెలంగాణ-రాజపేట

రాజపేట మండలం నమిలలో కమ్యూనిస్టు నాయకుడు సుంకరి భద్రప్ప మరణించగా శనివారం సీపీఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుంకారి భద్రప్ప మరణం కమ్యూనిస్టు పార్టీకి తీరని లోటన్నారు.ఆయన కుటుంబానికి కమ్యూనిస్టు పార్టీ అండదండలు ఎల్లవేళలా ఉంటాయని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి చిగురుల లింగం, యాదగిరిగుట్ట మండల కార్యదర్శి కల్లేపల్లి మహేందర్, సీనియర్ నాయకులు వేదాటి శ్రీదేవి, చెడుదీపు రామస్వామి, జీడిపల్లి ఉప్పల్‌రెడ్డి, రచ్చమారగోని దయాకర్‌గౌడ్, హైస్కూల్ ప్రిన్సిపాల్ కోడెల అంజనేయులు, అధ్యాపకులు, ఉపాధ్యాయులు, విద్యార్థినులు పాల్గొన్నారు.



టీఎస్‌యూటీఎఫ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటరు నమోదు



నవతెలంగాణ-భువనగిరి అర్బన్

నల్లగొండ, వరంగల్, ఖమ్మం ఉపాధ్యాయ నియోజకవర్గం ఎన్నికలలో భాగంగా ఓటరు నమోదు కార్యక్రమాన్ని శనివారం స్థానిక పట్టణకేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ బాలుర,బాలికల కళాశాలలో చేపట్టారు.ఈ సందర్భంగా టీఎస్‌యూటీఎఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి ముక్కెర్ల యాదయ్య మాట్లాడుతూ అర్హులైన ఉపాధ్యాయులు, అధ్యాపకులు ఓటరుగా నమోదు చేసుకోవాలన్నారు.ప్రభుత్వ విద్యారంగం పటిష్టతపై రాజీలేని పోరాటం చేసే అభ్యర్థులను ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎన్నుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో టీఎస్‌యూటీఎఫ్ జిల్లా ఆడిట్‌సభ్యులు గుజ్జబాలయ్య, డి.కుమారస్వామి, కె.వెంకన్న ఎస్.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



భవానీ యూత్ ఆధ్వర్యంలో అన్నప్రసాదం

నవతెలంగాణ-చౌటుప్పల్

మున్సిపల్ కేంద్రంలోని భవానీ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శ్రీ దుర్గాదేవి నవరాత్రోత్సవాల్లో భాగంగా డాక్టర్ శ్వేతప్రియాంక, సుధీర్ దంపతుల ఆధ్వర్యంలో శనివారం ఏర్పాటుచేసిన అన్న ప్రసాద కార్యక్రమాన్ని సింగిల్‌విండో చైర్మెన్ చింతల దామోదర్‌రెడ్డి, మున్సిపల్ వైస్‌చైర్మెన్ బత్తుల శ్రీశైలం ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ గోపగోని లక్ష్మణ్, మాజీ వార్డు సభ్యులు బత్తుల విప్లవ్‌కుమార్‌గౌడ్, నాయకులు మొగుదాల రమేశ్‌గౌడ్, వరగంటి రాజేందర్, మహేందర్, బొబ్బిళ్ల సుభాశ్, ఉడుగు వెంకటేశ్, ఎంఎస్.గౌడ్, ఉడుగు శ్రీనివాస్‌గౌడ్, దుబ్బాక ఆకాశ్‌రెడ్డి, అన్నమోని గోవిందరాజు, కాసుల వెంకటేశం, గోశిక నరేందర్ పాల్గొన్నారు.



రాజపేటలో దుర్గామాతకు ప్రభుత్వ విప్ ప్రత్యేకపూజలు

నవతెలంగాణ-రాజపేట

రాజపేట మండలకేంద్రంలో రాక్స్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దేవి శరన్నవరాత్రి ఉత్సవాల కార్యక్రమంలో శనివారం ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ప్రత్యేకపూజలు నిర్వహించారు.పూజారి చలివేదుల రాజేశ్వరిశర్మ మంత్రోచ్చారణలు చేస్తూ పూజాకార్యక్రమాలు నిర్వహించి ఆశీర్వదించారు. అనంతరం నమిల కేదారి నర్సమ్మ దంపతుల ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమాన్ని బీర్ల ఐలయ్య ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండలఅధ్యక్షులు నమిల మహేందర్‌గౌడ్, కిసాన్ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుడిగ పెంటయ్యగౌడ్, ఆలేరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ సిల్వేరు బాలరాజుగౌడ్, నమిల నరేష్ గౌడ్, రాజపేట పట్టణ శాఖ అధ్యక్షులు ఐరేని నవీన్‌కుమార్, భక్తులు పాల్గొన్నారు.అనంతరం రేణిగుంట గ్రామంలోని దుర్గామాత అమ్మవారి వద్ద ప్రత్యేక పూజలు చేశారు.

ఘనంగా గిరిప్రదక్షిణ

నవతెలంగాణ-యాదగిరిగుట్ట

యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనర్సింహాస్వామి జన్మ నక్షత్రం స్వాతి సందర్భంగా శనివారం కొండ చుట్టూ గిరి ప్రదర్శన కార్యక్రమం ఘనంగా చేపట్టారు.ఉదయం ఆరు గంటలకే దేవస్థానం ఈవో భాస్కర్‌రావు ఆధ్వర్యంలో సుమారు 5000 మంది భక్తులు ప్రదక్షిణ చేపట్టి స్వామివారిని దర్శించుకున్నారు.



సంక్షిప్త వార్తలు

భూదాన్‌పోచంపల్లి : మున్సిపల్ పట్టణ కేంద్రంలో అయ్యప్ప స్వామి దేవాలయంలో శ్రీశ్రీశ్రీ మద్దలమ్మ దేవి దేవాలయంలో శ్రీ దేవి శరన్నవరాత్రుల ఉత్సవాలు లో భాగంగా మూడవరోజు అయ్యప్ప స్వామి దేవాలయంలోఅన్నపూర్ణ మాత అవతారం సందర్భంగా మహా అన్నదానం కీర్తిశేషులు గుబ్బలమల్లారెడ్డి అనసూయ కుమారుడు జయపాల్‌రెడ్డి పావని దంపతులు మహాన్నదానం అన్నపూర్ణ మాత అవతారంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.మున్సిపల్ చైర్‌పర్సన్ చిట్టిపులు విజయలక్ష్మి శ్రీనివాస్, బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు గుజ్జసత్యం అపర్ణ దంపతులు దేవాలయ గోపురాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ ధర్మకర్త మండలి అధ్యక్షులు సురపల్లి రాము, ఉపాధ్యక్షులు చింతకింది దామోదర్, ప్రధాన కార్యదర్శి కడవేరు రమేష్, సహాయ కార్యదర్శి సీత రాజేంద్రప్రసాద్, కోశాధికారి తడక వెంకటేశం, గంగాపురం వెంకటేష్, దోర్నాల గణేష్,పగిడిమర్తి రాజు, చిట్టి శ్రీనివాస్, తండా కిషన్, కర్నాటి చందు, ఎడ్ల మనోజ్‌రెడ్డి, బుడిగే లింగం, కొమ్ము శ్యామ్, ఆకుల రాజు, ఉమాకాంత్ పాల్గొన్నారు.

రామన్నపేట: మండలంలోని వెల్లంకి గ్రామంలో శ్రీ శంభులింగేశ్వర స్వామి ఆలయం వద్ద ఎర్పాటు చేసిన శ్రీదుర్గాదేవి మండపంలో గ్రామ మాజీ ఎంపీటీసీ తిమ్మాపురం మహేందర్‌రెడ్డి మంజుల దంపతులు శ్రీ దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం మాజీ ఎంపీటీసీ ఏర్పాటు చేసిన అన్నప్రసాద వితరణ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వెల్లంకి గ్రామ మాజీ సర్పంచులు తాళ్లపల్లి సత్తిరెడ్డి, పున్న నర్సింహ, మాజీ ఎంపీటీసీ తాటిపాముల శేఖర్‌గౌడ్, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు ఐయిటిపాములపెద్దులు తుంటితూటి మురళి పాల్గొన్నారు.

ఘనంగా వెంకటస్వామి జయంతి

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

కేంద్ర మాజీ మంత్రి, పార్లమెంట్ సభ్యులు గడ్డం వెంకటస్వామి 95వ జయంతి సందర్భంగా జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన జయంతి నిర్వహించారు.జిల్లా స్థానిక సంస్థల అదనపుకలెక్టర్ గంగాధర్ ఆయన చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ పి.బెన్‌షాలోమ్, జిల్లా సాంఘిక సంక్షేమశాఖ అధికారి జైపాల్‌రెడ్డి, ఎస్సీ కార్పొరేషన్ శ్యామ్‌సుందర్,జిల్లా పంచాయతీ అధికారి సునంద, కలెక్టరేట్ ఏఓ జగన్మోహన్ ప్రసాద్ పాల్గొన్నారు.

రామన్నపేట:మండలంలోని తహసీల్దార్, మండల పరిషత్ కార్యాలయాలలో గడ్డం వెంకటస్వామి జయంతి నిర్వహించారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ లాల్ బహదూర్, ఎంపీడీఓ భూక్యా యాకూబ్‌నాయక్, సీనియర్ సహాయకులు గాలయ్య, ఆర్ఐలు శోభ, రాజేశ్వర్, స్రవంతి, శైలజ, శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.


భువనగిరిలో..


రామన్నపేటలో..

రాజపేట : రాజపేట మండల కేంద్రంలోని ఎంపీడీవో, తహసీల్దార్ కార్యాలయాల వద్ద మాజీ ఎంపీ వెంకటస్వామి జయంతి కార్యక్రమాన్ని అధికారికంగా నిర్వహించారు. తహసీల్దార్ దామోదర్, ఆర్ఐ రమేష్, ఇతర రెవెన్యూ సిబ్బంది ఉద్యోగులు, ఎంపీడీవో కార్యాలయం వద్ద సూపరింటెండెంట్ ఇన్నారెడ్డి వెంకటస్వామి చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగులు, ప్రతినిధులు, జర్నలిస్టులు పాల్గొన్నారు.

అడ్డగూడూరు : మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ శంకరయ్య కేంద్ర మాజీ మంత్రి గడ్డం వెంకటస్వామి జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది, ఈజీఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ కళాశాలలో బతుకమ్మ సంబురాలు

నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం

మండలకేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం బతుకమ్మ వేడుకలు నిర్వహి ంచారు.కేంద్ర మాజీ మంత్రి గడ్డంవెంకటస్వామి జయంతిని నిర్వహి ంచారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ బి.మాతేశ్వరి విద్యార్థులకు బతుకమ్మ విశిష్టతను తెలియజేశారు.కళాశాల లైబ్రరియన్ మంగ్యా నాయక్, లెక్చరర్లు,నాన్‌టీచింగ్ స్టాఫ్, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.



ప్యారారం గ్రామంలో ఉచిత వైద్యశిబిరం

నవతెలంగాణ-బొమ్మలరామారం

మండలంలోని ప్యారారం గ్రామంలో శనివారం ఉస్మానియా మెడికల్ కాలేజ్ విద్యార్థులు గ్రామాన్ని దత్తత తీసుకొని, వైద్యపరీక్షలు నిర్వహించారు. అనంతరం గ్రామంలో ఇంటింటికి తిరిగి సర్వే చేశారు.నెలలో ప్రతి శనివారం గ్రామానికి వచ్చి వైద్య పరీక్షలు నిర్వహిస్తామని తెలిపారు.గ్రామాన్ని ఉస్మానియా మెడికల్ స్టూడెంట్స్ వారు దత్తత తీసుకున్నందుకు మాజీఎంపీపీ చిమ్ములసుధీర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ రవీందర్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉస్మానియా హాస్పిటల్ ప్రొఫెసర్ హోదా నీలిమ, అసిస్టెంట్ ప్రొఫెసర్ పావని, మనీజా, రితిక, శ్రీనివాస్, విద్యార్థులు పాల్గొన్నారు.



పూర్ణగిరిలో అన్నదాన కార్యక్రమం

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

భువనగిరి మండలంలోని నమాత్‌పల్లి గ్రామంలో పూర్ణగిరి స్వయంభు శ్రీ సుదర్శన లక్ష్మీనర్సింహాస్వామి ఆలయంలో స్వాతి నక్షత్రం సందర్భంగా అనదాన్న కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శ్రీ లక్ష్మీనర్సింహాస్వామి ఉపాసనకులు బత్తిని రాములుగౌడ్ హాజరై, కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో నల్లమాస దానయ్యగౌడ్, భూషబోయిన శ్రీశైలంయాదవ్, నల్లమాసుఉపేందర్‌గౌడ్, గడసందుల రమేశ్, ఆలయ కమిటీ మాజీ చైర్మెన్ అతికంలక్ష్మీనారాయణగౌడ్, ఆలయపూజారి పవన్‌కుమార్‌శర్మ, వెంకటేష్, నల్లమాసు శంకర్‌గౌడ్, సుదర్శన్‌రెడ్డి, జంగారెడ్డి, శేఖర్, సబర్ కార్ వెంకటేష్, నల్లమాస్‌కుమార్ పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-వలిగొండ రూరల్

మండలపరిధిలోని సుంకిశాల గ్రామానికి చెందిన పోలేపల్లి ముత్తమ్మ శుక్రవారం అనారోగ్యంతో మృతి చెందింది.వారి కుటుంబాన్ని మాజీ సర్పంచ్ పైళ్ల సంధ్యా రాణి ఉపేందర్‌రెడ్డి శనివారం పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.వారి కుటుంబానికి రూ.5వేల ఆర్థికసాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో కొండే కిష్టయ్య, మంగజగన్, మంగ బాలయ్య,పబ్బతిగాని సత్తయ్య, మంగనర్సింహ, ఈతాప సత్తయ్య, పోలేపల్లి పెద్దస్వామి, రాములు, స్వామి, ఈర్లపల్లి స్వామి, ఉప్పలయ్య, ఇంజమూరి జంగయ్య, మొగిలిపాక నరేష్, తదితరులు పాల్గొన్నారు.

పెరిగిన నిత్యావసర ధరలను నియంత్రించాలి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

రానున్న దసరా దీపావళి పండుగల నేపథ్యంలో కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు నిత్యావసరాల ధరల పెరుగుదలను నియంత్రించాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చెక్క వెంకటేశ్ కోరారు.శనివారం మండలకేంద్రంలో శనివారం మండలకార్యదర్శి చౌడబోయిన పరుశరాములు అధ్యక్షతన పార్టీ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పప్పుదినుసులు,నూనె,ఉల్లిపాయ, కూరగాయల ధరలను పెంచడం వల్ల పేదలు ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు.పెరిగిన ధరలను తగ్గించలని కోరుతూ ప్రజలను సమీకరించి ఉద్యమిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో శాఖ కార్యదర్శి రవి,పోతు ప్రవీణ్, గిరబోయినసామి, అంజనేయులు, ఓదయ, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

దొంగతనాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

నవతెలంగాణ-మోత్కూర్

దసరా పండుగకు ఊరికి వెళ్లే ప్రజలు దొంగల పట్ల అప్రమత్తంగా ఉండాలని మోత్కూర్ ఎస్సై డి.నాగరాజు తెలిపారు.శనివారం ఆయన మాట్లాడుతూ ప్రజలు ఊరికి వెళ్లే సమయంలో వీలైనంత మేరకు ఇంట్లో విలువైన వస్తువులు, నగదు బంగారం ఆభరణాలు పెట్టకుండా జాగ్రత్త పడాలని, వాటిని బ్యాంకు లాకర్‌లో లేదా భద్రంగా ఉంచుకునేలా చూసుకోవాలన్నారు.బీరువా తాళం చెవులు బీరువాపై కానీ బట్టల కింద కానీ, ఇంట్లో కాని పెట్టి వెళ్లొద్దన్నారు.విలువైన వాహనాల తాళంచెవులు కూడా వెంట తీసుకెళ్తే మంచిదన్నారు.ఇంటిముందు తలుపులకు సెంటర్ లాక్ వేసి బయట గొళ్లెం పెట్టకండని ఇంటికి నాసిరకపు తాళాలను వాడొద్దన్నారు. బయటకు వెళ్లేటప్పుడు, వాకిట్లో ముగ్గులు వేసేటప్పుడు మెడలోని బంగారు ఆభరణాలు జాగ్రత్త వీలైతే చీర కొంగుతో కవర్ చేసుకుంటే మంచిదన్నారు.సీసీ కెమెరాను ఏర్పాటు చేసుకుంటే దొంగలు భయపడే అవకాశం ఉందన్నారు. భద్రత ఎక్కువగా ఉంటుందని .మీ ఇంటికి సీసీ కెమెరాలు సొంతంగా ఏర్పాటు చేసుకుంటే మొబైల్ యాప్ ద్వారా సీసీ కెమెరా దృశ్యాలను ఎప్పటికప్పుడు వీక్షించే అవకాశం ఉంటుందని తెలిపారు .మీరు బస్సు లేదా రైలు ప్రయాణ సమయంలో అపరిచిత వ్యక్తులు ఇచ్చిన తినుబండారాలు తీసుకోకూడదన్నారు. మీకు ఎవరిపైనన్న అనుమానం వస్తే 100 టోల్ ఫ్రీ నెంబర్ గాని లేదా మా వాట్సాప్ నెంబర్ 8712667510.కు డయల్ చేయాలని తెలిపారు.

వెంకటేశ్వర కాలనీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలి

నవతెలంగాణ-మోత్కూర్

మోత్కూర్ మున్సిపల్‌కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర కాలనీలో సమస్యలతో ఇబ్బందులు పడుతున్నామని, వెంటనే సమస్యలను పరిష్కరించాలని కోరుతూ శనివారం మున్సిపల్ చైర్‌పర్సన్‌కు, కమిషనర్‌కు కాలనీవాసులు వినతిపత్రం అందజేశారు.కాలనీలో ఉన్న బోరుకు కనెక్షన్ మంచినీటిసమస్యను పరిష్కరించాలని,కోతులు పందుల బెడద ఎక్కువగా ఉందని,కాలనీలో వీధిలైట్లు లేక రాత్రిపూట చీకటిగా ఉంటుందన్నారు. రాత్రివేళల్లో పాములు, తేళ్లు తిరుగుతున్నా యన్నారు.కాలనీవాసులు భయాందోళన గురవుతున్నారని, వెంటనే సమస్యలను పరిష్కరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కాలనీవాసులు నరేష్, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.



కస్తూర్బాగాంధీ అవుట్‌సోర్సింగ్ దరఖాస్తుల స్వీకరణ

నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి

భుదాన్ పోచంపల్లి మండలకేంద్రంలో కస్తూర్బాగాంధీ విద్యాలయంలో అటెండర్, రాత్రి కాపలాదారు, ఖాళీలను తెలంగాణ మోడల్ స్కూల్ లో కేర్ టేకర్ ఖాళీలను భర్తీ చేయుటకు అవుట్‌సోర్సింగ్ ప్రతిపాదికన దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు మండల విద్యాధికారి పి ప్రభాకర్ ప్రకటనలోతెలిపారు. అటెండర్, రాత్రి కాపలాదారు పోస్టుకు పదవ తరగతి ఉత్తర్ణిత సాధించిన 18 నుండి 45 సంవత్సరాలు కలిగిన మహిళలు కేర్ టేకర్కు డిగ్రీ బిఈడి ఉత్తీర్ణత సాధించిన 18 నుండి 45 సంవత్సరాలు మహిళలు దరఖాస్తు చేసుకోవాలని సంబంధిత ధ్రువీకరణ పత్రాలతో కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ కి ఈనెల 8లోగా దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆర్టీసీ బస్సు ఢీకొని వ్యక్తి మృతి చెందిన సంఘటన ఆలేరు మండలకేంద్రంలో శనివారం చోటుచేసుకుంది.ఎస్సై రజనీకర్ తెలిపిన వివరాల ప్రకారం... రాజపేట మండలం సోమవారం గ్రామానికి చెందిన తమ్మడి హరి గణేష్(32) ఆలేరు పట్టణం మీదుగా మోటార్ సైకిల్‌పై హైదరాబాద్ వైపు వెళుతుండగా, ఆలేరు బైపాస్ రోడ్డు వద్ద రోడ్డు దాటుతున్న క్రమంలో, వేగంగా వస్తున్న వరంగల్ వన్ డిపోకు చెందిన గరుడ బస్సు ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందాడు.మృతుడు హైదరాబాదులో డీజే ఆపరేటర్ గా పనిచేస్తున్నాడని తెలిపారు. వారి నాయనమ్మ నెలమాసికం సోమారంలో ముగించుకొని వెళుతున్న క్రమంలో సంఘటన చోటుచేసుకుంది. బాధితుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.



రోడ్డుకు ఇరువైపులా చెట్లను తొలగించిన మాణిక్‌రెడ్డి

నవతెలంగాణ-రాజపేట

బ్బిమర్రి నుండి చల్లూర్ వరకు రోడ్డుకు ఇరువైపులా ప్రమాదకరంగా ఉన్న చెటను మాణిక్‌రెడ్డిని తొలగింపజేశారు.పలుమార్లు యాక్సిడెంట్లు కావడంతో అడిగిన వెంటనే స్పందించి సహకరించి శనివారం ఇరువైపులా చెట్లను ధర్మగారి మాణిక్‌రెడ్డి తొలగింపచేశారని గ్రామస్తులు చెప్పారు. గ్రామ ప్రజల అందరి తరపున ప్రత్యేక ధన్యవాదాలు చెప్పారు. ఈ కార్యక్రమంలో గంగురాజురెడ్డి, బొంత సుధాకర్, సామల రమేష్,గుంటి భగవంతు, గంగు పాపిరెడ్డి,గుంటి శ్రీరాములు,గంగు జలంధర్‌రెడ్డి, సాగ నవీన్, షాడ స్వామి,ఆముదాల అజయ్, రేణిగుంట సాయి,బండపల్లి ప్రశాంత్, ఎండి హుస్సేన్, సొట్ట ప్రశాంత్, ఆముదాల విజయ్, కాకారం వంశీ, గుమ్ముల ప్రభాకర్ పాల్గొన్నారు.

కారు బోల్తా.. ఒకరు మృతి

- ముగ్గురికి గాయాలు

నవతెలంగాణ-మద్దిరాల

కారు అదుపు తప్పి రోడ్డు పక్కన గోతిలో పడి ఒకరు మృతి చెంది, ముగ్గురికి గాయాలైన ఘటన మండలంలోని రెడ్డిగూడెం గ్రామ స్టేజి సమీపంలో జాతీయ రహదారి 365పై చోటు చేసుకుంది. ఎస్సై యం. వీరన్న తెలిపిన వివరాల ప్రకారం మహా - బాద్‌కు చెందిన బత్తిని రవీందర్ గౌడ్ (55) మరో ముగ్గురు కలిసి హైదారాబాద్ కు స్వంత పని మీద బ్రిజా కారులో వెళ్ళే క్రమంలో రెడ్డిగూడెం స్టేజి దగ్గరకు చేరే సమయంలో భారీ వర్షం కురుస్తుంది అని ఆ సమయంలో కారు అదుపుతప్పి లోయలో బోల్తా పడి కారు నడుపుతున్న రవీందర్ గౌడ్ అక్కడికక్కడే మృతి చెందాడు. ముగ్గురు స్వల్ప గాయాలతో బయటపడ్డారు. మృతదేహాన్ని తుంగతుర్తి ఏరియా ఆసుపత్రి మార్చురీకి తరలించినట్లు తెలిపారు.

పోగొట్టుకున్న ఫోన్ అప్పగింత

నవతెలంగాణ-గరిడేపల్లి



పోగొట్టుకున్న మొబైల్‌ను ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం సహాయంతో కనిపెట్టి పోలీసులు భాధితునికి అందజేసినారు. మండల పరిధిలోని గడ్డిపల్లి గ్రామానికి చెందిన బచ్చు నారాయణ అనే వ్యక్తి 2 నెలల కిందట పోగొట్టుకున్న ఫోన్ ను ఆధునిక సాంకేతికత ద్వారా తిరిగి భాదితునికి అందజేయటం జరిగింది. ఈ సందర్భంగా ఎస్సై నరేష్ మాట్లాడుతూ ఎవరైనా ఫోన్ పోగొట్టుకుంటె కనుక పోలీసు స్టేషన్ సంప్రదిస్తే పోయిన ఫోన్ సిఈఐఆర్ యాప్ ద్వారా కనిపెట్టవచ్చని తెలిపారు. అలా అని తమ వస్తువుల పట్ల ఎవరు అ జాగ్రత్తగా ఉండకూడదని ఆయన సూచించారు. తన ఫోన్ తిరిగి అప్పజెప్పినందుకు ఎస్సై నరేష్ కు నారాయణ ధన్యవాదాలు తెలిపారు.

ప్రయాణికులను గమ్యస్థానానికి చేర్చడమే లక్ష్యం

- దసరాకు ప్రత్యేక బస్సులు
- మహాలక్ష్మి స్కీంతో ఆర్టీసీకి పెరిగిన ఆదాయం
- ప్రతిరోజు 2.86 లక్షల మంది ప్రయాణాలు
- 'నవతెలంగాణ'తో ఆర్టీసీ రీజినల్ మేనేజర్ రాజశేఖర్

నవతెలంగాణ-ప్రాంతీయ ప్రతినిధి నల్లగొండ

సురక్షితమైన ప్రయాణం అందిస్తూ ప్రయాణికులను గమ్యస్థానాలు చేర్చడమే లక్ష్యంగా రోడ్డు రవాణా సంస్థ పనిచేస్తుందని ఆర్టీసీ రీజినల్ మేనేజర్ రాజశేఖర్ పేర్కొన్నారు. విజయదశమి దేవీ నవరాత్రులను పురస్కరించుకుని ఆర్టీసీలో ప్రత్యేక బస్సులు నడుపుతున్న క్రమంలో శుక్రవారం ఆయన నవ తెలంగాణతో మాట్లాడారు. రీజినల్ వ్యాప్తంగా ఏడు డిపోలలో 640 బస్సుల ద్వారా ప్రతిరోజు రెండు లక్షల 50 వేల కిలోమీటర్లు వివిధ రూట్లో బస్సుల లో ప్రయాణికులను గమ్యస్థానాల కు చేరుస్తున్నట్లు చెప్పారు. జిల్లాలో మొత్తం 400 ఆర్టిసి బస్సులు, 240 అద్దె బస్సుల ద్వారా ప్రయాణికులకు గమ్యస్థానాలకు చేరుస్తున్నట్లు తెలిపారు. 86 మంది డ్రైవర్ల కొరత ఉన్నప్పటికీ మొత్తం రీజియన్ లో 2310 మంది సిబ్బందితో అధిగమిస్తూ గత ఏడాది కంటే మెరుగైన సత్ఫలితాలను సాధిస్తున్నామని చెప్పారు.



దసరాకు ప్రత్యేక బస్సులు..

విజయదశమి వేడుకలను పురస్కరించుకొని ప్రయాణికుల సౌకర్యార్థం నల్లగొండ నుంచి హైదరాబాద్‌కు అదనంగా ప్రత్యేక బస్సులు నడుపుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. సాధారణ బస్సుల్లో ఎలాంటి చార్జీలు పెరగవని. ప్రత్యేక బస్సులో మాత్రమే అదనంగా 1.25 శాతం చార్జీలు పెరుగుతాయన్నారు. గ్రామీణ ప్రాంతాలకు సైతం ప్రత్యేక బస్సులను నడుపుతున్నట్లు చెప్పారు.

మహాలక్ష్మి స్కీంతో ఆర్టీసీకి పెరిగిన ఆదాయం

మహాలక్ష్మి పథకం ప్రారంభం కాకముందు నల్లగొండ రీజియన్‌కు 1 లక్ష 86 వేల మంది ప్రయాణికులు ప్రయాణించే వారని, మహాలక్ష్మి పథకం అమలు తర్వాత 2 లక్షల 86 వేల మంది ప్రయాణికులు బస్సుల్లో నిత్యం తమతమ గమ్యస్థానాలకు చేరుకుంటున్నారని చెప్పారు. నిత్యం ప్రయాణికుల ద్వారా ఆర్టీసీకి ఒక కోటి 57 లక్షల రూపాయలు రోజువారి ఆదాయం వస్తుందని పేర్కొన్నారు. మహాలక్ష్మి పథకం అమలు కాకముందు కోటి 15 లక్షలు రోజువారీ ఆదాయం అని చెప్పారు.

సెలవుల్లో యథేచ్ఛగా పాఠశాల నిర్వహణ

- 'విద్యాశాఖ ఆదేశాలు మాకు వర్తించవు... మాది క్రిస్టియన్ పాఠశాల'

నవతెలంగాణ-తుంగతుర్తి



ఒకపక్క దసరా సెలవుల్లో పాఠశాలలు నడపవద్దంటూ అధికారులు చెప్తున్నా మరోపక్క ఈ ఆదేశాలతో మాకేమి పని అంటూ సెలవుల్లో సైతం పాఠశాల నడుస్తున్న సంగతి తుంగతుర్తి మండలంలో నెలకొంది. విద్యార్థులు తల్లిదండ్రులు తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రంలోని క్రిస్టియన్ పాఠశాల(మేరీ మదర్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల) జిల్లా విద్యాశాఖ అధికారి ఆదేశాలను సైతం లెక్కచేయకుండా క్లాసులు నిర్వహిస్తున్నారు.ఇదేమంటే మాది క్రిస్టియన్ పాఠశాల మాకు దసరాతో సంబంధం లేదని చెప్తున్నారు. క్రిస్టియన్ పాఠశాల అయినప్పటికీ అందులో బోధిస్తున్న ఉపాధ్యాయులు విద్యార్థులు అందరూ క్రిస్టియన్ వాళ్ళు కాదు కదా అంటే వారి దగ్గర సమాధానం లేదు. సెలవులు వచ్చాయని సంబరపడుతున్న విద్యార్థులకు పాఠశాల యాజమాన్యం ప్రత్యేక తరగతులు నిర్వహించడం ఏంటని విద్యార్థుల తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఈ విషయం విద్యాశాఖ అధికారులకు తెలిసినప్పటికీ తెలియనట్లు వ్యవహరిస్తున్నారని ఆరోపణలు వెలువెత్తుతున్నాయి.

మండల విద్యాశాఖ అధికారి- బోయిని లింగయ్య వివరణ..

ఈ విషయంపై మండల విద్యాశాఖ అధికారి వివరణ కోరగా సెలవుల్లో పాఠశాల నడపొద్దని సంబంధిత పాఠశాలను ఆదేశించామని తెలిపారు. సెలవుల్లో పాఠశాల నిర్వహిస్తే చర్యలు తప్పవు అన్నారు.



సీతారాం ఏచూరి ఆశయాలను ముందుకు తీసుకెళ్తాం

నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్

సీతారాం ఏచూరి ఆశయాలను ముందుకు తీసుకెళ్తామని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి రవినాయక్‌లు పిలుపు నిచ్చారు.శనివారం మిర్యాలగూడ మండలం భగ్యగోప సముద్రంతండా రెండవ శాఖ మహాసభ నిర్వహించారు.ఇటీవల మరణించిన అఖిలభారత ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు.అనంతరం వారు మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం నల్ల చట్టాలను తెచ్చి రైతాంగ వ్యతిరేక కార్యక్రమం చేస్తూ మత రాజకీయాలు చేస్తుందని విమర్శించారు.బీజేపీ అధికారంలోకొచ్చినప్పటి నుంచి ప్రజల్లో మతతత్వాన్ని రెచ్చగొడుతూ నిత్యం దాడులకు ప్రేరేపిస్తుందన్నారు.మహిళలపై నిత్యం లైంగికదాడులు జరుగుతున్నాయని, ప్రజా సమస్యలు పరిష్కరించడంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని విమర్శించారు.ప్రజాసమస్యల పరిష్కారం కోసం పోరాడిదే కమ్యూనిస్టులేనన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు రవి, భాగ్యానాయక్, హుష్యానాయక్, వినోద్‌నాయక్, కస్నానాయక్, బాబు, దేవిలాల్, తదితరులు పాల్గొన్నారు.



అన్నపూర్ణ అవతారంలో అమ్మవారు

నవతెలంగాణ-మిర్యాలగూడరూరల్

శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శనివారం మండలంలోని యాదగారిపల్లి గ్రామంలో శ్రీ కనకదుర్గ అమ్మవారు అన్నపూర్ణ దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయ నిర్మాణకర్త బంటు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ యాద్గార్‌పల్లి గ్రామంలో కొలువై ఉన్న శ్రీ కనకదుర్గ అమ్మవారు గత 24 సంవత్సరాల నుంచి ఆలయంలో వైధిక విధివిధానంగా శ్రీ మహాకాళి, శ్రీమహాలక్ష్మీ , శ్రీ మహా సరస్వతి, త్రిముత్వాత్మిక శ్రీదుర్గా శరన్నవరాత్రి ఉత్సవాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.మిర్యాలగూడ రైస్‌మిల్లర్స్ అసోసియేషన్‌అధ్యక్షుడు గౌరుశ్రీనివాస్‌దంపతులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో అప్పనబోయినరామకృష్ణ, పాకమధు, పాకఅయియ్య, తిప్పన ప్రతాప్, దుండిగాల శివ, మెండె మణిదీప్, ఉరుకొండ రవి, నక్క వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



బీక్యానాయక్ మృతి బాధాకరం

నవతెలంగాణ-డిండి

డిండి మండలం జాల్‌తండాకు చెందిన సీపీఐ సీనియర్ నాయకులు రమావత్ బీక్యానాయక్ ఇటీవల మృతి చెందడం బాధాకరమని సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు, గిరిజన సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమావత్ అంజయ్యానాయక్ అన్నారు.శనివారం బీక్యానాయక్ కుటుంబసభ్యులను ఆయన పరామర్శించి మాట్లాడారు.పార్టీ కార్యక్రమాల్లో బీక్యానాయక్ ఎప్పుడూ చురుకుగా పాల్గొనే వాడని చనిపోయే వరకు కమ్యూనిస్ట్ పార్టీని వీడలేదన్నారు.అతను మననుండి దూరమవ్వడం బాధాకరమని తెలిపారు.పరామర్శించిన వారిలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బొడ్డుపల్లి వెంకటరమణ, రైతుసంఘం జిల్లా అధ్యక్షులు ఎండీ మైనోద్దీన్,సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు తూంబుచ్చిరెడ్డి, డిండి మండల కార్యదర్శి శ్రీరామదాసు కనకాచారి, సహాయ కార్యదర్శి బొల్లె శైలేష్,ఏఐటీయూసీ జిల్లా సహాయకార్యదర్శి నూనె వెంకటేశ్వర్లు,ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఎనమల్ల నవీన్, ఏఐవైఎఫ్ డిండి మండల నాయకులు బబ్లు పాల్గొన్నారు.

ప్రమాదాలు నివారించేందుకే కాటమయ్య రక్షణ శిక్షణ

- కల్లుగీత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మడ్డి అంజిబాబు

నవతెలంగాణ-పెన్‌పహాడ్



ప్రమాదాలు నివారించేందుకె కాటమయ్య రక్షణ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కల్లుగీత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మడ్డి అంజిబాబు తెలిపారు. శనివారం మండల కేంద్రంలోని ఒక ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన గీత కార్మికులుకు ప్రమాదాలు నుండి రక్షించుట' శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ గీత కార్మికులకు గాయాలు కాకుండా నివారించేందుకు రాష్ట్ర ప్రభుత్వం రక్షణ కిట్టు ఏర్పాటు చేసిందని, ప్రభుత్వం ప్రవేశపెట్టిన కాటమయ్య రక్షణ కిట్టు ఎంతో ఉపయకరమైందని గీతా కార్మికులు దీనిని ఉపయోగించుకోవడం వల్ల ప్రమాదాలన్నీ నివారించవచ్చని తెలిపారు. ఈ రక్షణ కిట్టు ఉపయోగించుకోకుండా తాటి చెట్టు ఎక్కి కిందపడితే ప్రభుత్వం ఎక్స్ గ్రేషియా ఇవ్వదని అందుకని రక్షణ కిట్టు ప్రతి గీత కార్మికుడు ఉపయోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గీత కార్మిక సంఘం నాయకులు మోదాల లక్ష్మయ్య, బెల్లంకొండ శ్రీరాములు, గీత కార్మిక సంఘం మండల అధ్యక్షుడు పొట్టిశెట్టి సైదులు, జిల్లా కమిటీ సభ్యులు బోడ సైదులు, బోడ పరశురాములు, వివిధ గ్రామాల నుండి సోసైటీ అధ్యక్షులు మామిడి వెంకన్న, దొంతగాని రాంబాబు, పందిరి సైదులు, మామిడి కృష్ణయ్య, మరియు ఎక్సైజ్ డిపార్ట్మెంట్ అనిల్, నర్మద, బిసి వెల్ఫేర్ హాస్టల్ వార్డెన్లు భుజంగం రాంబాబు, ట్రైనర్స్ అబ్బగాని కాశయ్య, ఆకుల రమేష్, అనంతుల చంద్రయ్య, గీత కార్మిక సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

రాజపేట మండలానికి సాగునీరు తీసుకురావాలి

నవతెలంగాణ-రాజపేట



రాజపేట మండలంలోని జాల కురారం, రాజాపేట గ్రామాలకు చెందిన గొల్లపల్లి కృష్ణారెడ్డి ,జడల శేఖర్ గౌడ్ ,జూకంటి ఐలయ్యలు ఇటీవల మరణించడం మృతి చెందారు.కాగా వారి కుటుంబాలను శనివారం మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి పరామర్శించి మనోధైర్యం అందించారు.ఈ సందర్భంగా గ్రామాలలో మాట్లాడుతున్నప్పుడు కురారం, జాల రైతులు తమకు నీళ్లు కావాలని, చెరువులకు నీళ్లు వచ్చేందుకు కృషి చేయాలని ఆమెను కోరారు. మాజీ విప్ మాట్లాడుతూ ప్రస్తుతం సాగు జలాలు తీసుకురావాలంటే పరిష్కారం ఉన్నదని, గతంలోనే సాగు జలాల కోసం కురారం, పాముకుంట మిగతా ప్రాంతాల కోసం పరిష్కారమార్గం వెతకడం జరిగిందని వివరించారు. అప్పటి ఇంజనీర్లు మాజీ మంత్రి తన్నీరు హరీష్‌రావు సహకారంతో మల్లన్న సాగర్ నుంచి వస్తున్న ప్యాకేజ్ 15 కాల్వ ద్వారా గంధ మల్ల కంటే పైన కాలువకు ఒక ఓటి ఇచ్చి 19 కిలోమీటర్ల కాలువ తవ్వితే తప్పకుండా ఈ ప్రాంతానికి నీళ్లు వచ్చే అవకాశం ఉందన్నారు. దీనికి సంబంధించి డీపీఆర్‌ను సబ్మిట్ చేశామన్నారు.భూసేకరణ కోసం రూ.12.30 కోట్లు విడుదల చేయించినట్లు రైతులకు కూడా భూసేకరణ డబ్బులు ముట్టినవని,కాలువ పనులు కూడా సుమారు 6 కిలోమీటర్ల పైగా పని పూర్తయ్యిందన్నారు.కాల్వను తవ్విస్తే తప్పకుండా మల్లన్న సాగర్ ద్వారా నీళ్లు మన ప్రాంతానికి మిగిలిన గ్రామాలకు నీరందే అవకాశం ఉందన్నారు.. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు సట్టు తిరుమలేష్, భాస్కర్ గౌడ్, వెంకటరామిరెడ్డి, మధుసూదన్‌రెడ్డి, సంతోష్‌గౌడ్, బొంగోని ఉప్పలయ్య, గజ్జలరాజు, బాలస్వామి, కిషన్, రాగీర్ బాలయ్యగౌడ్ పాల్గొన్నారు.

గోదావరి జలాలతో టేకులసోమారం చెరువును నింపాలి

నవతెలంగాణ-వలిగొండ రూరల్



టేకులసోమారం గ్రామంపై భాగాన వెళ్లనున్న కాలేశ్వరం కాల్వకు తూమును ఏర్పాటు చేసి టేకులసోమారం ం గ్రామ చెరువును గోదావరి జిల్లాలతో నింపి ప్రజలకు మూసీ మురికి కాలుష్యం నుండి విముక్తి కల్పించాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి సిర్పంగిస్వామి, మండలకార్యదర్శి వర్గ సభ్యులు చీర్క శ్రీశైలంరెడ్డి డిమాండ్ చేశారు.శనివారం గ్రామంలో నిర్వహించిన ఆ పార్టీ గ్రామ మహాసభలో వారు మాట్లాడారు.టేకులసోమారం గ్రామ పైభాగం నుండి కాలేశ్వరం బస్వాపూర్ ప్రాజెక్టుకు చెందిన కాల్వ వెళ్తుందన్నారు.ఈ కాల్వకు తూమును ఏర్పాటు చేసి టేకులసోమారంలో ఉన్న చెరువులోకి నీటిని తీసుకొచ్చి నింపాలని డిమాండ్ చేశారు.చెరువు అభివృద్ధి కోసం ప్రభుత్వం తగిన నిధులను కేటాయించాలని కోరారు.చెరువు వద్దకు వెళ్లే మట్టిరోడ్డును మెటల్ రోడ్డుగా మార్చాలని డిమాండ్ చేశారు. గ్రామంలో అర్హులైన అన్ని కుటుంబాలకు రేషన్ కార్డులు వెంటనే ఇవ్వాలని, నూతన పెన్షన్లను ఇచ్చి పేదలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.ఈ మహాసభకు సిపిఐ(ఎం) సీనియర్ నాయకులు రేఖల లక్ష్మీనారాయణ అధ్యక్షత వహించగా నాయకులు దండెం నర్సిరెడ్డి, శాఖ కార్యదర్శి చేగోరి నగేష్, నాయకులు శంకరయ్య, గోపాల్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మంజీత్ కాటన్ మిల్లులో పత్తి కొనుగోళ్లు ప్రారంభం



నవతెలంగాణ-సూర్యాపేట రూరల్

మండల పరిధిలోని బాలెంల గ్రామ సమీపంలో గల మంజీత్ కాటన్ మిల్లులో శనివారం పత్తి కొనుగోల్లు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా గ్రేడర్ బాటియా మాట్లాడుతూ...రైతులు నాణ్యమైన, ఆరబెట్టిన పత్తిని తీసుకొచ్చి ప్రభుత్వ మద్దతు ధర పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మారేపల్లి ప్రభాకర్, బిక్షం, రాజు, తదితరులు పాల్గొన్నారు.

సమయ పాలన పాటించని వైద్యులు,సిబ్బందిపై చర్యలు తీసుకోవాలి

- 24గంటల వైద్య సేవలు అందించాలి

నవతెలంగాణ-గుండాల

మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సమయపాలన పాటించకుండా ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్న వైద్యులు,సిబ్బందిపై విచారణ జరిపి శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి మద్దెపురం రాజు కలెక్టర్‌ను శనివారం ఒక ప్రకటనలో కోరారు.ప్రతిరోజు వందకు పైగా బయటి రోగులు వచ్చే దవాఖానలో రోగులకు త్రాగునీరు,మూత్రశాలలు, మరుగుదొడ్లు,ఫ్యాన్లు,లైట్లు వంటి కనీస మౌలిక సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు.అనేక ఏండ్లుగా మొదటి ఏఎన్ఎం,సెకండ్ ఏయన్ఎం,ల్యాబ్ టెక్నీషియన్, ఫార్మసిస్టు,కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్,అటెండర్,స్వీపర్ మొదలైన 18 రకాల పోస్టులు ఖాళీగా ఉన్నాయని పేర్కొన్నారు.

నవరాత్రి ఉత్సవాల్లో ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-పెన్‌పహాడ్



నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మండలంలోని దుపహాడ్ గ్రామంలోని దుర్గ మహేశ్వర ఆలయంలో మాజీ జెడ్పీటీసీ పిన్నని కోటేశ్వరరావు రమణ దంపతులు శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అన్నపూర్ణాదేవి అవతారంలో దర్శనం ఇచ్చిన అమ్మవారి కరుణా కటాక్షాలు గ్రామస్తులం దరిపై ఉండాలని అన్నారు. కాంగ్రెస్ ఆధ్వర్యంలో నవరాత్రులు ఎంతో వైభవంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి ఆర్తి కేశవులు, గ్రామ అధ్యక్షుడు దొంగరి సైదులు, దొంగరి సోమేశ్వరరావు బొలిశెట్టి సైదులు, గోపగాని శ్రీనివాస్, పిన్నని సందీప్, ఆర్తి సూర్యనారాయణ, ముదిగొండ వెంకటయ్య, పత్తిపాక నాగమణి, బొలిశెట్టి సత్యవతి, పబ్బతి శంకరమ్మ కీత సరోజినమ్మ, చెరుకుపల్లి లక్ష్మి, మాలధారణ స్వాములు, తదితరులు పాల్గొన్నారు.

కిట్స్ కళాశాలలో బతుకమ్మ సంబురాలు

నవతెలంగాణ-కోదాడ టౌన్

స్థానిక కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో బతుకమ్మ సంబురాలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బతుకమ్మ సంబురాలలో పాల్గొన్న విద్యార్థినులను కళాశాల చైర్మన్ నీలా సత్యనారాయణ చరవాణి ద్వారా అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ డాక్టర్ సిహెచ్ నాగార్జున్ రావు, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి గాంధీ, మహిళలు స్రవంతి,లక్ష్మి, సరిత, హిమబిందు, లావణ్య, ప్రత్యుష,జ్యోతి, ప్రియాంక, రమ్య, ఝాన్సీ, సుప్రియ, మమత, శ్రీవిద్య విద్యార్థులు పాల్గొన్నారు.

'రైతులకు ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలి'


నవతెలంగాణ-తిరుమలగిరి



వానకాలం సీజన్ ధాన్యం కొనుగోలు చేసే సెర్ప్, ఐకెపి సెంటర్ నిర్వాహకులు రైతులకు ఇబ్బంది కలగకుండా రైతుల ధాన్యాన్ని కొనుగోలు చేయాలని తిరుమలగిరి తహసిల్దార్ హరిప్రసాద్ అన్నారు. శనివారం తిరుమలగిరి మండల సమైక్య కార్యాలయంలో ధాన్యం కొనుగోలు కేంద్రాల సభ్యులు ఇన్చార్జిలతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ముఖ్యంగా సన్నధాన్యం కొనుగోలు కేంద్రం నిర్వహించే నిర్వాహకులు తేమ 14 శాతం ఉండేలా చూసుకోవాలన్నారు. ఈ సమావేశంలో ఏపిఎం సైదయ్య, ఏవో నాగేశ్వరరావు, ఏఈ ఓ వెంకటరెడ్డి, సిఫ్ లక్ష్మణ్ నాయక్ వివిధ గ్రామాల కేంద్రాల నిర్వహకులు ఇన్చార్జిలు బానోతు భాస్కర్ నాయక్, ధరావతు రాజశేఖర్, గూగులోతు రూప, బానోతు రవీందర్, మల్లేష్ పాల్గొన్నారు.

